Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, TUESDAY, 2-6-42 * No. 63

315373

రోమెలు సేనాని ఆలోచనలు తారుమారైనవి

నైట్సు బ్రిడ్జి యుద్ధంలో బ్రిటిషు విజయం

ఆక్సిసు సేనలు పూర్తిగ ఓడలేదు

జర్మను సేనాని ఖైదీ చేయబడుట

కెయిరో, జూను 1:—

లిబియాలోని జర్మనుసేన లింకను ఓడింపబడలేదు. కాని, నైట్సు బ్రిడ్జివద్ద జరిగిన యుద్ధములో బ్రిటిషు సేనలకే ప్రారంభవిజయము లభించెను.

జర్మను ఆఫ్రికాసేనలకు అధిపతిగా నున్న జనరలు లడ్విగ్గు క్రూవెల్లుగారు ఒక గస్తీవిమానములో పోవుచుండగా ఆ విమానం బ్రిటిషు సేనల మకాముపద్ద పడగొట్టబడెను. దానిలోనున్న క్రూవెల్లుగారు ఖైదీగా పట్టుకోబడిరి.

టోబ్రూకును జర్మనులు పట్టుకొన జాలకపోయిరి

టోబ్రూకును పట్టుకోవలెనని రోమెలు సేనాని సంకల్పించిరి. కాని, వారి సంకల్పం నెరవేరలేదు.

నైట్సుబ్రిడ్జివద్ద పోరాడుచున్న బ్రిటిషు సేనలను జనరలు నారిస్‌గారు నడిపించుచున్నారు. మరొక పటాలమును జనరలు గాట్‌గారు నడిపించుచున్నారు.

జర్మనుసేనలు యెచట కేంద్రీకరించవలెనని యత్నించుచున్నారో తెలియడంలో జర్మనుసేన చాలాభాగము బ్రిటిషు సేనలకు తూర్పుగా నేయున్నది. బ్రిటిష్‌వారు నాటిన ముందుగనుల ప్రాంతమునకు చుట్టును జర్మను సేనలు చేరుతున్నవి. జర్మను టాంకులు పజనులకొలది నైట్సుబ్రిడ్జివద్ద నాశనమైనవి.

బ్రిటిష్ మందుగనులగుండా జర్మనులు త్రోవలు చేసిరి

మే 30 తేదీ నుండియు జర్మనులు తమ సేనలను పడమటివైపుకు చేర్చుచున్నారు. టాంకులను ప్రతిఘటించే ఫిరంగులను విశేషంగా అచటచేర్చెను. ట్రైనుంచి కాపూజోకు పోవురస్తామీద బ్రిటిషువారు సేలలో మాటుపెట్టించిన మందుగనులుకలవు. వీటిని జర్మనులు భేదించి రెండుకాల్వలుగా జేసికొనియీ కాల్వగుండా, తమ ఆయుధశకట సామగ్రులను గొనిపోవుచున్నారు. ఈ కందకములలో టాంకు ప్రతిఘటనఫిరంగులను చేర్చియున్నారు. ఈ కందకములమీదకు బ్రిటిష్‌ఫిరంగులు బారు చేయబడి కాల్పబడుచున్నవి. బ్రిటిష్‌విమానాలుకూడా ఆకందకములమీద బాంబులు వేయుచున్నవి. ఈ మందుగనులకు తూర్పువైపున యింకను శత్రువుయొక్క టాంకులు మోటారుశకటములు చాలా కలవు. వీనిమీద కూడా బ్రిటిష్‌విమానాలు నిరంతరముగా బాంబులు వేయుచున్నవి.

జర్మనులు తమసేనను పూర్తిగా ప్రయోగించుచున్నారు

బ్రిటిషువారికి యిప్పుడు యుద్ధము చేయుచున్న సేనలుగాక, వెనుకవైపున నూయజీకాల్వ సంరక్షణార్థమై ఈజిప్టుసంరక్షణార్థమై మరికొంతపెద్దసేన నిల్వయుంచబడినది.

కాని, జర్మనుసేనానియగు రామెలు తన సేనలనంతను యుద్ధరంగములో ప్రవేశపెట్టి పోరాడుచున్నాడు. బ్రిటిషువారు త్రిపోలీమీదకు దండయాత్ర సాగించేయెడల జర్మనులకు నిల్వసేన చాలా తక్కువగా నున్నది. జర్మనుసేనలకు సప్లయిలు తెచ్చేమార్గములమీద బ్రిటిషువిమానాలు తీవ్రంగా విమానదాడులు సాగించినవి. అందువల్ల జర్మనులు తమ సాయుధమోటారు శకటశ్రేణిని క్రమేణ వెనుకకు పక్షి మదిశగా తీసికొనిపోవుచున్నారు. చాలా టాంకులను వెనుకకు తీసికొని పోగల్గిరి. కాని, జర్మనులకు చాలా తీవ్రమైన నష్టము కలిగెను. ఇకముందు జర్మనుసేన ఇంకా ఎంత మిగిలియున్నదో చూడవలసి యున్నది. బ్రిటిషువారు తమ టాంకులను మరమ్మతుచేసి కొత్త టాంకులను కూడా తీసికొనిరాగల్గిన యెడల, త్రిపోలీవరకు జర్మనులను వెంటాడి బ్రిటిషువారు వెనుకకు తరిమివేయగలరు.

అమెరికను బాంబువిమానాలు బాంబులు వేయుటవల్ల మందుగనులు నాటబడినచోట్ల ఆ మందుగనులు ప్రేలి పెద్దకాల్వలు కందకములు ఏర్పడినవి. ఈ కందకములగుండా జర్మను సేనలు తప్పించుకొని వెనుకకు పారిపోవుచున్నవి. ఈ కాల్వలలోని ఉత్తరభాగమందున్న జర్మనుసేనమీదను జర్మను మోటారు శకటములమీదను ఆదివారమునాడు అమెరికనుకి బాంబరు విమానాలు బాంబులు వేసెను. 15 నిమిషములు బాంబులు వేయగా డజనులకొలది జర్మను మోటారు శకటములు నాశనము చేయబడెను.

జనరలు రోమెలుగారి విశ్వప్రయత్నం

జర్మనుసేనానియగు రోమెలుగారు తమ యుద్ధసన్నాహములగూర్చి జారీచేసిన ఒక ప్రకటనపత్రము బ్రిటిషువారి చేతులలో చిక్కినది. ఆప్రకటనపత్రములో యీక్రిందిరీతిగా నున్నది:—

లిబియాలోని బ్రిటిషుసేనలను ఎదిరించి విజయమును సాధించుట కొక కట్టుకడపటి ప్రబల ప్రయత్నము చేయబడుచున్నది. అందుకొరకై సంపూర్ణమైన ఆయుధపరికరములు గల ఒక ప్రబలమైన మెట్టసైన్యమున్నూ ఒక ప్రబలమైన విమానదళమున్నూ సిద్ధపరచబడినది. జర్మను సోల్జరులున్నూ ఇటాలియను సోల్జరులున్నూ చేరిన మన పటాలములు ప్రశస్తమైనవి. విజయమునకు తప్పక లభించగలదు.

జర్మను సేనాని ఖైదీగా పట్టుకోబడెను

కెయిరో, జూన్ 1:—

జర్మను ఆఫ్రికా పటాలమునకు సేనానియగు జనరలు అడ్విగ్ క్రూవెల్‌గారు ఖైదీగా పట్టుకోబడిరి.

ఇతడు 50 సంవత్సరముల వయస్సువాడు. రైనులాండు కాపురస్థుడు. ఇతడిదివరలో జనరలు రామెలు సేనాధిపతికింద జర్మను ఆఫ్రికా పటాలమునకు ఆధిపత్యమువహించి నడిపించిరి. యుగోస్లోవియా పై జర్మనులు దండెత్తినపుడు ఇతడు అచట జర్మనుటాంకుదళమును నడిపించెను.

(4 వ పేజీ చూడుడు)

'టోమాహాక్' విమానం



లిబియాయుద్ధంలో మిత్రమండలివారీ విమానములను అధికముగ ఉపయోగించుచున్నారు. గంటకు 328 మైళ్లు ప్రయాణమొనర్చును. విమానములో రెండు మరఫిరంగులు రెక్కలమీద నాలుగు మరఫిరంగు లున్నవి.

రష్యా యుద్ధరంగవ్యాప్తికి హిట్లరు ఆలోచనలు

టర్కీ, పర్షియాలగుండా కత్తెరవ్యూహము

న్యూయార్కు, జూను 2:—

ఈ నెలలోనో, వచ్చేనెలలోనో హిట్లరు రష్యాయుద్ధరంగమున మొత్తంమీద ఉద్ధృతిని ప్రారంభింప నుత్తరువుచేయు నుద్దేశముతో నున్నట్లు బెర్లిన్‌లో నున్న అసోసియేటెడ్‌ప్రెసు ప్రధానవిలేఖరి లూయీలాంక్నర్ ఇక్కడ సోమవారం డ్రాటింగాం ఓ నుంచి దిగగానే చెప్పెను. హిట్లరు టర్కీ పర్షియాలగుండా సేనలను నడిపి కత్తెరవ్యూహమును పన్ను నాలోచనలో నున్నట్లును ఆయన చెప్పెను.

"ఈ విషయములు నాకు లిస్బను నుంచి బయలుదేరే నాడు జర్మను వర్గముల ద్వారా తెలియవచ్చెను. వాటిని నేను నమ్మకుండా ఉండటానికి కారణ మేమీ కనిపించటము లేదు." అనియు ఆయన చెప్పెను.

ఇప్పుడీ డ్రాటింగాము ఓడలో గ్రీసునుంచివచ్చిన ఒక అమెరికా దేశస్థుడు మరో విషయమునుగూడా ఆయనకు తెలియజేసెను. డార్డినల్సులో సేనలను దింపటంకోసం ఓడలను ఆయోనియను సముద్రంలోని గ్రీకు దీవులలో జర్మను కార్మికులు 4 వేల మంది విధి విరామం లేకుండా పనిచేస్తున్నారట.

మార్పు లేదు

మాస్కో, జూన్ 2:—

సోవియటు నడిరాత్రిప్రకటన యిట్లు తెలిపినది: —

"జూన్ 1 న యుద్ధరంగమున ముఖ్యమైన దేమీ జరగలేదు. మే 30 తో అంతమైన వారమున 432 జర్మను విమానములు నాశన మొనర్చబడెను. అదేకాలమున మనవి 134 నాశనమైనవి."

మే 31 రాత్రిన యుద్ధరంగమున ముఖ్యమార్పు లేమీ లేవని మిట్టమధ్యాహ్నప్రకటన తెలిపినది.

వీపూరివై సోవియటుబాంబర్ల దాడి

బర్లిను, జూన్ 1:—

నిన్నరాత్రి ఫిన్లండు జలసంధి తూర్పు కొసనున్న వీపురిపైన సోవియటు బాంబర్లు దాడి జరిపినవి-అని ఫిన్లండు హైకమాండు ప్రకటన తెలిపినది.

సంధి షరతులు కఠినంగా నుండవలెను

హాలిఫాక్సుప్రభువు ప్రకటన

కొలంబస్ డిలవేర్, జూన్ 2:—

యుద్ధానంతర మేర్పడు అంతర్జాతీయ పోలీసుదళములో అమెరికా చేరునని సమ్నరు వెల్సుగారు చెప్పే జోస్యమునకు బ్రిటిషు రాయబారి యగు హాలిఫాక్సు ప్రభువు సంతసించెను. "యుద్ధానంతరము జరుగు సంధి కఠినమైన షరతులతో కూడుకొని యుండవలెను. ఇట్టి పనులు మూలజర్మనీ చేయు నవకాశము లేకుండ చేయవలెను. కాని జర్మను ప్రజలయెడలమాత్రము ఉదారముగా ప్రవర్తింపవలెను. జర్మనులు శాంతియుతముగా జీవించు నవకాశములు కలిగింపవలెను" అని హాలిఫాక్సుప్రభువు చెప్పెను.

ఆర్తరు మూరుగారు

కలకత్తా, జూన్ 1:—

కలకత్తాలో స్టేట్సుమను పత్రికాసంపాదకుడు విలియం ఆర్తరు మూరుగారు చీనాలో చుంగకింగుకు వెళ్లారు. వారు నేడు మళ్లీ కలకత్తా వచ్చారు. (అ. ప్రె)

జపాను కొత్తపోటు

కాంటను ప్రాంతమున ప్రారంభం

షెంగ్‌షీను చైనసేనల వశమగుట

చుంకింగు, జూన్ 1:—

సోమవారము రాత్రి చైనా సైనికాధికారులీ క్రింది ప్రకటనగావించిరి:—

కాంటనునుండి ఉత్తరముగా జపాను సేనలు క్రొత్తపోటు ప్రారంభించెను. జపాను సైనికదళములు సింగ్‌చిన్, షెంకాంగు, సినియాలనుండి కదలెను. చీనాసేనలు వారిని ఫెంగ్‌చూన్‌వద్ద అడ్డగించిరి.

జపానుసేనల వెనకతట్టుగా వెళ్లి చైనా సైనికులును, చాటుమాటు యుద్ధదళములును స్థానికప్రజలతోడ్పాటుతో షెంగ్‌షీను పట్టణమును పట్టుకొనిరి.

జపానువారిపోటు ఆవబడినది

పూర్వ చీనాయందలి జనరల్ చాంగ్‌కైషేకుగారి సేన చెకియాంగురాష్ట్రములో జపానువారినుండి నాల్గు ముఖ్యపట్టణములను తిరిగి పట్టుకొన్నది. రైల్వేమీద పోరాటము జరిగినతరువాత కిన్వాకు 48 మైళ్లు పశ్చిమమున లంగ్యూకావల చైనాసైనికులు జపానువారి ముఖ్యపోటును ఆపిరి.

చెకియాంగురాష్ట్రములో జపాను సేనల నష్టము

చుంకింగు, జూన్ 1:—

చెకియాంగు రాష్ట్రి మధ్యభాగమున పోరాడుచున్న తమ సైనికుల సహాయార్థమై గత బుధవారమునాడు 4 వేల మంది జపాను సైనికులు చెకియాంగ తీరమున దిగిరి. కాంటన్ చెలుపలగూడ బలీయమగు జపానుసేనలు నడుచుచున్నట్లు తెలియుచున్నది. ఈ ప్రాంతములో జపానువారాక్రమించుకొన్న ప్రదేశముల పై చైనాసైనికులు హఠాత్తుగా అనేక దాడులు గావించిరి వాంకాంగు వద్దను, కాంటను-కాలూన్ రైల్వేమీదనున్న యితర ప్రదేశములవద్దను అడపతడప పోరాటము జరుగుచున్నది. పశ్చిమ పాంటంగురాష్ట్రిములోను, దక్షిణ హోపెలు రాష్ట్రములోను జరిగిన పోరాటములలో నసేకవేలమంది జపానువారు హతులైరి. ఈ ప్రాంతములలో పోరాట మింకను సాగుచున్నది. ప్రతీకారమునకు గాను జపానువారు 200 కు పైగా చైనాపౌరులను సన్నీలతో పొడిచిచంపిరి.

పశ్చిమ యూనానులో పోరాటము

బొంబాయి, జూన్ 1:—

పశ్చిమయూనాను రాష్ట్రంలో చైనా సేనలు గత గురువారమునాడు కియూచెంగు తూర్పుననున్న ఒక ముఖ్యస్థలమును పట్టుకొనిరి. చైనా సైనికులును, బర్మాయూనాను సరిహద్దుపట్టనున్న వాంటింగు నుండి క్రొత్తగావచ్చిన జపానుసేనలకును పోరాటము జరుగుచున్నట్లు తెలియనిచ్చినది.

గత మంగళవారము చైనా బాంబర్లు మాంగ్షీ, కియూ చెంగులపిద్దనున్న జపాను సైన్యములపై దాడిగావించెనని ఒకసిపాయి చెప్పెను.

విజయమునకు ఆయుధసామగ్రి అవసరము

అమెరికాకు ఛాంగ్‌కైషేక్ విజ్ఞప్తి

న్యూయార్కు, జూను 1:—

అమెరికా సంస్థానాలకు బ్రాడ్‌కాస్టు చేయుచు, చైనా సర్వసేనాధిపతియగు జనరల్ చాంకైషేక్‌గారు ఈ క్రిందివిధముగా చెప్పిరి.—

అమెరికావారు తయారుచేయు ఆయుధ సామగ్రిలో 100 కి 10 శాతములు యిచ్చుచో చీనావారు పూర్తిఫలితములను కనబరచెదరు. విజయము కలుగవలసినచో ప్రజల ఉత్సాహమునకు తోడు ఆయుధ సామగ్రిగూడ నుండవలెను. ఆఖరుకు మనకు విజయము తప్పదు. ఎంతకైనా లెగించి ప్రతిఘటించుటకు చైనా ప్రజలు కృతనిశ్చయులై యున్నారు.

అట్లాంటిక్ ఛార్టరు

అట్లాంటిక్ ఛార్టరులో నిర్వచింపబడిన సిద్ధాంతములు మంత్రాంగమునకు సంబంధించిన సమస్త వాక్యములు కావని మా చీనా ప్రజలు నమ్ముచున్నారని నామాటలు విను వారందరు గ్రహింపవలెను.

యుద్ధ సమీక్ష

చర్చిలు ప్రసంగించును

లండను, జూను 1:—

పార్లమెంటు తిరిగి సమావేశమయినపుడు యీసారి యుద్ధపరిస్థితులగూర్చి చర్చిలు ప్రధాని ఉపన్యసించును. లిబియానుగూర్చి, కాలోనుపై దాడిగూర్చి, రష్యను పరిస్థితులనుగూర్చి చెప్పెదరు. చర్చిలుగారు ఆఖరుసారి డియోగో స్వారెజు (మడగాస్కరు) వశపరచుకొన్నపుడు కామన్సుసభలో ఉపన్యసించిరి.

హేడ్రిక్ స్థితి

చాల విషమముగా నున్నది

లండను, జూన్ 1:—

హేడ్రిక్‌స్థితి చాల విషమముగా నున్నట్లు నేడు (సోమవారము) తెలియవచ్చెను.

ఆక్సిసు సేనానాయకులు

(*)

రోములో త్వరలో సమావేశమయ్యెదరు

టోకియో, జూను 1:—

ఆక్సిసు రాజ్యముల సేనానాయకుల సభ త్వరలో రోము నగరమునందు సమావేశమగునని నిచి నిచి షింమోనుపత్రిక నేడు తెల్పుచున్నది.

"నాశా వ్యవహారము లందు ఆక్సిసు రాజ్యాల సహకారముగూర్చి ముఖ్యముగ చర్చించునని తెలిపిరి.

మెక్సికో యుద్ధ ప్రకటన

అధ్యక్షుని సంతకమైనది

మెక్సికో, జూను 1:—

ఆక్సిసుపై మెక్సికో యుద్ధమును ప్రకటింపవలెనను పత్రముపై నేడు (సోమవారం) సంతకములు జరిగెను. అధికారరీత్యా ప్రకటన రేపు (మంగళవారం) జరుగును.

తూర్పు అట్లాంటికు రేవు, జూన్ 1:—

మొదటిసారి మెక్సికో సింధుశాఖలోని ఒక చిన్న ఆక్సిసు జలాంతర్గామి వచ్చినట్లు నౌకాశాఖవారు సోమవారం ప్రకటించిరి. అమెరికా వర్తక నావను టార్పెడో చేసి ముంచిన సందర్భంలో ఈవార్తను ప్రచురించిరి.

రాజప్రతినిధి కార్యవర్గం

కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం

రాయ్ ఉస్మానుగార్కు స్థానముండునా?

(మా ప్రత్యేకవిలేఖరి)

ఢిల్లీ, జూన్ 1:—

రాజప్రతినిధి కార్యసంఘసభ్యుల సంఖ్యను హెచ్చించుటను గురించి రాజప్రతినిధి ప్రకటనచేయుటకు మళ్లీ కొన్ని అభ్యంతరాలు కలిగినట్లు తెలిసింది. "ఇండియాలో కమ్యూనిస్టులు యుద్ధకార్యాలలో మనఃపూర్వకంగా దొరతనంవారికి సర్వవిధములా సహాయము చేస్తున్నారు. ఆపార్టీ నాయకులలో నొకరిని రాజప్రతినిధి కార్యసంఘంలో సభ్యునిగా నియమించినయెడల కమ్యూనిస్టు పార్టీవారింకా చాలా అధికంగా కూడా సహాయము చేస్తారు." అని కొందరు ప్రముఖులు చెపుతూవున్నారు.

ఇండియా ప్రభుత్వంవారి కార్మిక శాఖలోని వోవర్సీసు శాఖలోను కమ్యూనిస్టులకు చాలా ముఖ్యమైన వుద్యోగాలనిచ్చివున్నారు.

ఎమ్. ఎన్. రాయిగారికి స్థానం

ఎమ్. ఎన్. రాయిగారిని దేశరక్షణశాఖాసభ్యుని (సివిలండిఫెన్సు మెంబరు)గా నియమించవలె నని వీరు సూచిస్తున్నారని తెలిసింది. రాఘవేంద్రరావుగారు సెలవుమీద వెళ్లిన తరువాత ఎమ్. ఎన్. రాయిగారు పదవికి నియమింపబడవచ్చు నని అనుకొంటున్నారు.

సర్ మహమ్మదు ఉస్మానుగారు

ఇండియను డిఫెన్సుమెంబరుగా సర్ మహమ్మదు ఉస్మానుగారిని నియమిస్తారన్న వదంతి చాలా అధికంగా వున్నది. వీరిప్పుడు జాతీయ దేశరక్షణసంఘంలో అధికమైన శ్రద్ధతో పనిచేస్తున్నారు.

ఒకనిర్మాణశాఖను ప్రత్యేకముగా యేర్పరచవలె నని అమెరికా లెక్కలమీమనువారు సూచించారు. ఇండియాలోని గొప్ప గొప్ప పారిశ్రామికులు మొదలైనవారు దీని కంగీకరించడములేదు. ఇప్పుడు సప్లయి శాఖలోవున్న సిబ్బందియే చాలు నని వీరంటున్నారు. దీనిని గురించి ఇండియా బ్రిటను దొరతనాలవారికి తంతివార్తలు జరుగుతూవున్నాయి.

తోటల ఆనందము

నీ శక్త్యానుసారము నీవు పాటుబడినయెడల మన దేశములో ఆహారవిషయమై చింత యనవసరము. నీ కొక తోటయున్నయెడల, చిన్నదైనప్పటికిని, నీవు కనీసము యుద్ధభయము నుండి యైనను విముక్తుడవు కాగలుగుదువు.

నీవు తినుయాహారము నిన్ను పరిపూర్ణమైన ఆరోగ్యములో నుంచనియెడల వనవిహారసౌఖ్య మనుభవించలేవు. ఇప్పుడే వానాకాలమునకు ఏర్పాటుచేయుము. చెడిపోనియు, తొందరగా పెరుగునవియు యగు బంగాళాదుంపలు, ఉల్లిపాయలు, అరటికాయలు, మరింకేదైన కూరగాయలు పండించే ప్రయత్నము చేయుము.

అధిక ఆహారమును పండించుడు.

హిందూదేశపు యుద్ధదళమును తయారుచేయుడు.

నోటీసు

ది ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

కరెంటు అకౌంట్లకు ది 1942 సం॥ జూన్ 10-వ. తేదీలగాయతు ½% మాత్రమే వడ్డీ యివ్వబడును,

కావలెను

ఆరుమాసములు తృప్తికరమైన ప్రొబేషన్ తదుపరి ఖాయమైన ఉద్యోగమునకు అర్హత కలిగిన ఒక అప్పర్ సబార్డినేట్ డ్రాఫ్ట్స్‌మన్ కావలెను. అభ్యర్థులు పనిచేయు సమర్థత కల్గియుండవలెను. ఫినిష్ చేయబడిన సాధారణ ప్లానులనుంచి, ఆదే భవన నిర్మాణమున ఎలివేషనులోను డిజైనింగ్, డ్రాయింగ్, యెస్టిమేటింగు వగైరాలయందు భవన నిర్మాణపు యూరోపియన్ ధరంలో అనుభవము గలవారికి అధిక్యమివ్వబడును. జీతము స్కేలు రు. 60-2½-80. ఖాయపర్చిన వారికి సంస్థానపు రూల్సు ప్రకారం ప్రావిడెంటు ఫండు వెనిఫిట్, శెలవు, ప్రయాణపు ఖర్చులు యివ్వబడును.

సి. వి. రావు,
దివాన్ సాహెబ్, జయపూర్. (ఒరిస్సా)

సిరోన్‌చా, ఇండిపెండెంటు లోకల్ బోర్డువారి యాజమాన్యము క్రిందనున్న ప్రైమరీ పాఠశాలలలో నెలకు రు. 15/- ల జీతముపైని పనిచేయుటకు 20 మొదలు 25 సం॥ముల వరకు వయసు గల 10 మంది తెలుగు టైయిపిడు ఉపాధ్యాయులు, ఒక హిందూ ఉపాధ్యాయిని కావలెను.

అభ్యర్థులకు ప్రావిడెంటు ఫండు యివ్వబడును. దరఖాస్తులు, యోగ్యతాపత్రములతోను, 8 ఆణాల స్టాంపుతోను ది 1942 సం॥ జూన్ 15-వ తేదీ లోపుగా యీ క్రింది సంతకముదారునకు చేరునట్లు పంపుకొనవలెను.

వైస్ ఛైర్మన్,
ఇండిపెండెంటు లోకల్ బోర్డు,
సిరోన్‌చా, చాందాజిల్లా, సి. పి.

హీరా రబ్బర్ వర్క్స్

1727, గంజ్ బజారు,

సికింద్రాబాదు (డక్కన్.)

టీట్సు, పాలపీకలు, రబ్బరు ఉంగరాలు, డ్రాపర్సు సర్జికల్, రంగువేసే వాళ్ల చేతితొడుగులు, బెలూన్లు మొదలగు అన్ని విధములగు రబ్బరు లేటెక్సు సరకులు తయారుచేయుదురు.

కాన్వాసర్లు, కొనుగోలుదార్లు కావలెను.

భగవద్గీత - బైబిల్ - కొరాను

పేజీలు 1018 పుటలు రెండవ ముద్రణ రూ. 4-0-0
మహాపురుషుల జీవితములు ,, 2-0-0
శ్రీ కృష్ణచైతన్యచరితము ,, 2-0-0
మూడు జతసారికొనువారికి రు. 6-0-0 మాత్రమే పోస్టేజి రు. 1-6-0 వేరు.

వి. వి. రత్నశర్మ, దుర్గాఅగ్రహారం, బెజవాడ.

దంపుడు బియ్యం

అఖిలభారత గ్రామపరిశ్రమల సంఘముచే సర్టిఫికేట్ పొందబడి బిటమిన్ రైస్ అసోసియేషన్ ద్వారా కెనాలిలో తయారగుచున్న అన్నిరకముల దంపుడు బియ్యములకు ఆడ్వాన్సుపంపుతూ ఆర్డరులనిచ్చి తెప్పించుకొన గోర్తాను.

మద్ది వెంకటరంగయ్య, గుంటూరు.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ

హెడ్డాఫీసు: ఏలూరు.

శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.

కేటలాగు ఉచితము.

మనవి

సమస్త ఆయుర్వేద ఔషధములకు ఖ్యాతిగాంచిన నిలయం.

శ్రీ సంజీవిని ఆయుర్వేద ఫార్మసి,

హెడ్ ఆఫీసు, భీమవరం ప॥గో॥ (రిజిష్టర్డు)

క్యాటలాగు ఉచితము.

గంటల పంచాంగం

చిత్రభాను సం॥ అ॥ జ్యేష్ఠ బ॥ పంచమి
1942 సం॥ జూన్ 3 బుధవారం
బు॥ పం॥ రా॥ 11-36 ఉ॥ పా॥ ఉ॥ 7-30
వర్జ్యం ప॥ 11-18 మొ॥ 12-49 కు.
బ॥ షష్ఠి జూన్ 4 గురువారం
సు॥ మ॥ రా॥ 9-46 శ్ర॥ ఉ॥ 6-17 ధనిష్ఠ
తె॥ 5-19 వర్జ్యం ప॥ 10-7 మొ॥ 11-39 కు.

ఆంధ్రపత్రిక

1942 సం॥ జూన్ 2-వ తేది
మంగళవారము

ఆచార్యులగారినిశ్చయం

సి. రాజగోపాలాచారిగారు దక్షిణజిల్లాలలో సంచారముచేసి వచ్చిన పిమ్మటగూడా, తా నింకను పట్టుదలతో తన ప్రచారమును సాగించెదననియే ప్రకటించెను. శ్రీ ఆచార్యులుగారి స్వభావము యెరిగిన వారి కెవరికిని ఇది ఆశ్చర్యము కలిగింపదు. వారేది ప్రారంభించినను, తుదివరకు చూడనిదిగాని వదలరు. గాంధీమహాత్మునిమీదను, కాంగ్రెసుమీదనువారిపుడుసాగించుచున్న తిరుగుబాటు ప్రచారము కూడా అట్టిదే.

కాని, దక్షిణజిల్లాలలో తా నుపన్యసించినసభలకు వచ్చిన ప్రజల సంఖ్యనుబట్టి, తన యభిప్రాయములను వారందరును ఆమోదించుచుండిరనుకొనుట కంటె వెర్రి యుండదు. సుబాసు చంద్రబోసుగారు, కాంగ్రెసు క్రమశిక్షణ చర్యలకు గురిచేయబడిన కొత్తలో చెన్నపురికి వచ్చినపుడు, వారి ఉపన్యాసమును వినుటకు లక్షలకొలది ప్రజలువచ్చిరి. వారిలో బోసుగారి అభిప్రాయములను ఆమోదించినవా రెంతమంది? ఆసభలకు వచ్చినవారిలో, రాజగోపాలాచారిగారిపుడు జరిపిన సభలకు వచ్చినవారి సంఖ్య ఎన్నోవంతు? ప్రజాభిప్రాయము తనకు అనుకూలముగ నున్న దని కన్నరుచు ఆతురతలో రాజగోపాలాచారిగారు, మధురలో తప్ప మరెచ్చటను తమ సభలో అల్లరులు జరుగ లేదనిరి. ఈ పర్యటనమునందలి తుదిసభలో గౌ॥ సాంబమూర్తిగారు రుపన్యసించుచు, సభ్యులు అల్లరులు లేకుండ ప్రశాంతముగ వినిన సభ అదియొక్కటే అని చెప్పిరి. వీనిలో ఏది నిజము? ఆవిషయము ఎట్లున్నను, సభ్యులు అల్లరి చేసిననే గాని, తన అభిప్రాయములతో ఏకీభవింపనట్లు భావింపనను సిద్ధాంతమును రాజగోపాలాచారిగారు ప్రతిపాదించెదరని తలంపము.

పాకిస్థాన్ విషయమున గాంధిమహాత్ముడు, ఉప్పునకూ, కప్పురమునకూ ఎంత భేదమున్నదో, రాజగోపాలాచారిగారి అభిప్రాయములకును తాను దెలుపుచున్న అభిప్రాయములకును అంత భేదమున్నదని ప్రకటించెను. రాజగోపాలాచారిగా రీవిషయమై మాటలాడుచు, తమ ఉభయులకు ఎట్టిభేదమును లేదనియు ఒకరు "ఆరు" అని అనుచుండగా రెండవవారు "అరడజన్" అని అనుచుండిరనియు, నుడివిరి. వా రుభయులకును గల భేదము అట్టిదే అయినచో, రాజగోపాలాచారిగారు, గాంధిమహాత్ముని మాటలనే యెందుకు అంగీకరించరాదు. మండుయెండలలో రాజగోపాలాచారిగారు, ఇపు డీప్రచారమును తలపెట్టి ప్రయాసపడు టెందుకు? కాంగ్రెసు వాదులలోనే వృథా కలహముల రేకెత్తించు టెందుకు? మహాత్మునికి తనకు ఈ విషయములో నిజమైన అభిప్రాయ భేదము లేదనియు మహాత్ముని అభిప్రాయముననే తాను ప్రచార మొనర్చుచుంటి ననియు ప్రజలను భ్రమింపజేయుటకంటె తమకు గల విభేదములను రాజగోపాలాచారిగారు స్పష్టముగ వివరించుట, ఋజువైన మార్గము గాదా!

వ్యాఖ్యలు-విమర్శలు

కాగితానికీ, సిరాకు, తక్కిన ముద్రణా సామగ్రి కంతటికీ ధరలు హెచ్చిపోవటంచాత పత్రికా నిర్వహణం ఇదివరకే కష్ట సాధ్యమైంది. కొద్దిగానో, గొప్పగానో దేశంలో వుండే ప్రతిపరిశ్రమకూ, ప్రతివ్యాపారానికీ యుద్ధపు దెబ్బ తగలటంచేత పత్రికలప్రకటనలు కూడా చాలాభాగం పడిపోయినవి.

* * *

ఒకవైపు వ్యాపారంలో ఎద్దడికీ, వేరొకవైపు ప్రభుత్వంవారి వొత్తిడికీ [illegible] అవుతూ, దినగండం నూరేళ్ల ఆయుస్సు [illegible] రోజులు గడుపుకొస్తూన్న వార్తాపత్రికలకు [illegible] ప్రభుత్వంవారు కొత్త పుత్తరువు నొకదాన్ని విధించారు. ఈపుత్తరువు ననుసరించి వార్తాపత్రికలన్నీ తమపుటలసంఖ్యను తగ్గించుకోవలసివచ్చింది.

* * *

పన్నెండు పుటలు మొదలుకొని ఇరవై, ఇరవై నాలుగు పుటలవరకూ వివిధవార్తలనూ విశేషాలనూ ప్రచురించే వార్తాపత్రికలు ఈ యుద్ధపు దినాల్లో నాలుగు లేక ఆరు పుటల్లో కాలుచేతులు ముడుచుకోవలసివస్తే పత్రికా నిర్వాహకులకూ, పాఠకులకుకూడా ఆసౌకర్యంతప్పదు. పత్రికలచెల హెచ్చించడంకంటె ఆపుండే నాలుగు పుటలలోనే సాధ్యమైనంతవరకు ముఖ్యవార్తల నన్నిటినీ సంగ్రహంగా పాఠకులకునివేదించుకోటం ఉత్తమమని పత్రికా నిర్వాహకులు చాలామంది ఈపద్ధతి ననుసరిస్తున్నారు.

* * *

నిన్నటిరోజున వెలువడిన పత్రికలన్నీ బక్కచిక్కినట్టు కనిపించాయి. బలం తగ్గినా గుణంలోపించకుండా చూచే బాధ్యత పత్రికా నిర్వాహకులపైన వుంది. నిర్వాహకులు తమ బాధ్యత లను సక్రమంగా నిర్వర్తించాలి అంటే పాఠకుల సహకార, సానుభూతులు చాలా అవసరం. ప్రజలూ, పత్రికలకు వ్రాసే విలేఖరులు యావన్మంది నిర్వాహకుల చిక్కులను గమనించి వార్తలను గానీ, వ్యాసాలను గానీ సాధ్యమైనంత సంగ్రహపరిచి పంపుతూవుండాలి. ప్రజలూ, పత్రికారచయితలూ పరస్పరం ఈ విధంగా తోడ్పడినట్టయితే, ముందు రానున్న ఆపత్తును ధైర్యముతో ఎదుర్కొగలము.

* * *

సింధురాష్ట్రంలో హర్రుల దురాగతాలు నడచటానికిగాను కొన్నిప్రాంతాల్లో సైనిక శాసనం అమలుజరుపబడినట్టు సింధు ప్రభుత్వంవారు నిన్న ప్రకటించారు. ఈ ప్రకటనలో ప్రభుత్వంవారు తెల్పిన విషయాలను బట్టిచూస్తే హర్రులు తమ నాయకుడైన పిగారో పీరుయొక్క ఆజ్ఞమేరకు ఈ అత్యాచారాల నన్నిటినీ ఒక పద్ధతిగా జరుపుతూ వున్నట్టూ, ప్రభుత్వంవారి సెలగైనా వొత్తిడిచేసి, భయపెట్టి నిర్బంధంలో వుండే తమనాయకుణ్ణి విడుదల చేయించుకోదలచినట్టు విదితమవుతున్నది.

* * *

దౌర్జన్యకారుల బలవంతానికి ప్రభుత్వం లోబడినట్టయితే ఆ, అర్డరులు నేలపాలు కాక తప్పవు. ప్రజలశాంతి, భద్రతలకు స్వస్తి చెప్పవలసివస్తుంది. ప్రభుత్వమే స్తంభించిపోతుంది. బొంబాయిలో అల్లరులు చెలరేగినపుడు మాజీ కాంగ్రెసు హోం మంత్రి మున్షీ గారి పట్టుదలవల్లనే రౌడీ మూకలొంగిపోవలసి వచ్చినది. సింధుప్రభుత్వంవారు పూనికతో తమ విధులను నిర్వర్తించబూనినందుకు సంతోషించవచ్చు.

* * *

సర్ ఇబ్రహీం రహీంతుల్లాగారు 80వ యేట నిన్నటిరోజున దివంగతులైనట్టు తెలిసి విచారించనివారుండరు. సర్ ఇబ్రహీంగారు ప్రజాహితజీవితంలో బహు కాలం గడిపి, 1931లో భారతశాసన సభాధ్యక్షులుగ ఎన్నికోబడిరి. సర్ ఇబ్రహీంగారు చక్కని జాతీయదృక్పథం కలిగినవారు. ప్రభుత్వంవారి విజాతీయపద్ధతులను నిరభిమానంగా విమర్శించటానికి వీరెన్నడూ వెనుదీసినవారు కాదు. ఇట్టి ప్రజానాయకుని కోల్పోవటం ముస్లింసంఘానికేగాక, యావద్భారత జాతికి కూడా గొప్పనష్ట మని చెప్పవచ్చు.

* * *

దేశంలోని ప్రజాభిప్రాయం ఆలహాబాదులో జరిగిన అఖిలభారత కాంగ్రెసుసంఘం

రాజాజీ ఇంతవరకూ సాధించినది?

కాంగ్రెసులో కలతలు తెచ్చిపెట్టడమే

సి. ఆర్. ప్రచారమును గూర్చి సత్యమూర్తి ఖండన.

కొడైకెనాల్, మే 31:—

శ్రీమాన్ ఎస్. సత్యమూర్తిగారు కొడైకెనాల్‌నుంచి శ్రీ రాజగోపాలాచారిగారి ప్రచారాన్ని ఖండిస్తూ ఈక్రింది ప్రకటన గావిస్తున్నారు:—

'నేను రాజాజీ ప్రచారంలోని ఉపన్యాసాలను చాలా శ్రద్ధగా గమనిస్తున్నాను. అంతా తానుచెప్పినదే సత్యమనీ, కాంగ్రెసు చెప్పినది అపసవ్యమని ఆయనభావంగా కనిపిస్తోంది. జపానుదాడి యెదర్చటానికి కాంగ్రెసు అధిష్ఠానవర్గం గట్టిగా తలచుకోలేదనీ, నిన్నమొన్నటి దాకా అందొక సభ్యుడుగాఉండి, ఇవాళ అందుండి రాజీనామా ఇవ్వడంతోనే జపాను ఉధృతాన్ని ఎదుర్కొనటానికి తానొక్కడే బద్ధకంకణుడ నయనని ఆయనతలచటం విచిత్రంగా ఉంది. దౌర్జన్యరహితాత్మకమైన అసహకారోద్యమాన్ని అవలంబించి శత్రువు నెదుర్చటానికి కాంగ్రెసు సుస్థిరసంకల్పం చేసుకొనేఉంది. డిఫెన్సు ఇస్తేనేగాని ప్రజలేమి చెయ్యలేరని ఇంతదాకా వేదికలెక్కి మహోపన్యాసాలు గావించిన రాజాజీ ఈనాడు రంగు పిరాయించాడని కాంగ్రెసు ఆయన్ననుసరించలేదనటం ఆయనతప్పా కాంగ్రెసుతప్పా?

మద్రాసులో మిశ్రమప్రభుత్వం

మద్రాసులో మిశ్రమ ప్రభుత్వాన్ని గూర్చి రాజాజీ తన సంకల్పమేమో స్పష్టంగా చెప్పటంలేదు. అఖండభారతం ఏమైపోయినా, తనకొక్కడికీ మద్రాసులో మంత్రిపదవి అలంకరించటానికి కాంగ్రెసు ఎప్పటికైనా అంగీకరిస్తుందని నిజంగా ఆయన నమ్ముతున్నారా? రక్షణశాఖాధికారం లేని ఏప్రభుత్వాధికారమైనా మృగ్యమే. అది ఒకనిస్తేజమైన రాజకీయప్రదర్శనశాల అవుతుంది. గవర్నరు అభిమానానికి పాత్రమై అప్రులు చాచి హర్షోత్సాహాలు వెనుక ఆయన ప్రధాని గవైభవంగా పరిపాలన సాగించాడంటే కాంగ్రెసు అండ సంపూర్ణంగా ఉంది. ఇప్పుడు శాసనసభ ఆయుర్దాయం అయిపోయిందనీ, బ్రిటిషు పార్లమెంటుచే పునఃప్రాణప్రతిష్ఠ చేయబడిందనీ రాజాజీకి తెలియదా? ప్రతిపక్షంవారందర్నీ తన అండకు జేర్చుకున్నా ఆయనకు బలంచాలదు. 1935 భారతప్రభుత్వ చట్టంక్రింద ప్రస్తుత శాసనసభలను రద్దుచేసి క్రొత్తఎన్నికలు జరుపక ఈ శాసనసభకు ఊపిరిపోస్తూ ఉండటానికి గవర్నరుకు అధికారంలేదు. అధికారంలేని ప్రభుత్వంలో కూర్చొనేకన్న కూర్చోకుండానే ప్రజలకు మనం ఏమైనా చెయ్యగలమని నా అభిప్రాయం.

రాజాజీ సాధించినది

కాంగ్రెసు-లీగు సభ్యానికి, హిందూ, ముస్లిం సభ్యానికి ఆయన వ్యత్యాసాన్ని గమనించడంలేదు. పాకిస్తాన్ ఇస్తే ఇప్పుడు జపాను నిరోధోద్యమం బలపత్తర మవటం పోయి కుంటువడుతుంది. ఇంతవరకు ఈయన సాధించినది కాంగ్రెసుముస్లింలలో కలతలు తెచ్చిపెట్టటమే. వంగ, పంజాబు రాష్ట్రాలు, దేశంలోనూ ఈ రెండు కులాలమధ్య పోరుపులు పెంపొందించాడు. జపానుదాడి భీతిలో ఈయన సత్యాన్ని మాడలేకపోతున్నాడని గాంధీజీ చెప్పినదంతో నిజం. ఇప్పుడు మాటయిస్తే తరువాతవాళ్లు నిక్కచ్చి చెయ్యరనటం అవివేకం. బ్రిటను రక్షించలేదని ఆయనభయం. జపాను భారతదేశాన్నంతా ఏకంగా జయించలేదని నా అభిప్రాయం. కాంగ్రెసు స్వయంపోషక కార్యక్రమమే దేశానికి అవలంబనీయం. కాంగ్రెసు హిందూ ముస్లిం ఐక్యతకు మనసారా పనిచెయ్యలేదని ఆయన అనడం దురన్యాయం. కాంగ్రెసు ఏంచెయ్యలేదు? గాంధీ మొదలైనవారు జిన్నాతో రాజీకి చెడితే ఫలితం శాపనార్థాలు, దూషణలు వచ్చినమాట, కాంగ్రెసు అధ్యక్షుని 'ప్రదర్శనపు పిల్లవాని' గను నిందించిన మాట రాజాజీ మరచిపోయాడా? లీగు విపరీత కోర్కెలను కాంగ్రెసు ఎన్నిటికి అంగీకరించలేదు, అంగీకరించదు.

రాజాజీ భ్రమపోలేదు!

తన వాదంకోసంకాదని ఖండిస్తూన్న గాంధీ, నెహ్రూల మాటలను అనుకూలంగా ఉపయోగించుకోవటం రాజాజీకి ఉచితం కాదు. లీగుతో కలిస్తేమటుకు స్వాతంత్ర్యం వస్తుందనే హామీ ఏముంది? ఎంతమంది కలసి వచ్చినా డిఫెన్సు ఇచ్చేదిలేదని క్రిప్సు చెప్పిన మాటలప్పుడే మరచిపోయిరా? కాంగ్రెసు రహస్యంగానూ, అధికారముకంలోనూ అన్ని వ్యవహారాలు సాగిస్తోందని ఈయన చెప్పేమాటలు వింటే ఈ మాట్లాడేది రాజాజీ యేనా లేక జిన్నా ఆమెరీలా అనుకోవలసి వస్తోంది. ఆయన ఆమాటలను ఉపసంహరించుకోవాలి. ఈయన ప్రచారం కాంగ్రెసును బలహీనపరుస్తుంది. తమిళ దేశస్థులంతా మర్యాదగా గట్టిగా ఆయనను కాంగ్రెసుకు అనుకూలంగా నడవకుని మందలిస్తారని నే ననుకుంటాను.

న్యూఢిల్లీ, జూన్ 1:—

బ్రిటిషు ప్రభుత్వమువారి అంగీకారముతో త్వరలో భారతదేశమునందు తమ కార్యాలయముల నేర్పరుచుటకు బ్రహ్మ ప్రభుత్వమువారు సంకల్పించుచున్నారు-అని ఒక పత్రికాప్రకటన తెలుపుచున్నది.

కాంటరుబరీపై శత్రువిమానదాడి

కొలోను దాడికి ప్రతిక్రియ

నష్టపు వివరములు

బర్లిను, జూన్ 1:—

కలోనుపై దాడికి ప్రతిక్రియగా, బలిష్టమైన జర్మను బాంబుధ్వంసము నిన్నరాత్రి కాంటర్బరీని బాంబుచేసినది, అని ఇవాళ అధికారప్రకటన తెలిపినది.

నష్టముల వివరము

లండను, జూన్ 1:—

ఇవాళ సోమవారం ఉదయం విమాన మంత్రివర్గం వారిట్లు ప్రకటించిరి:—

"నడిరాత్రి గడచిన కొంతసేపటికి శత్రువిమానములు ఆగ్నేయ ఇంగ్లాండులో ఒక పట్టణముపై దాడి జరిపినవి. ఎక్కువనష్టము సంభవించినట్లు, జననివాసము లున్నచోట్లకలిగినది. అక్కడ కొన్నిమంటలు లేచినవి. కొంత జనహాని జరిగినట్లు తెలుపబడినది. రాత్రి నూడుశత్రుదాడి విమానములు నాశన మొనర్పబడినవి."

వివరములు

నిన్నరాత్రి 50 శత్రువిమానములు ఇంగ్లాండుమీదికి వచ్చినవి. అందులో సగం కాంటర్బరీపై దాడిజరిపినవి. దాడిసమయమున కాంటర్బరీ కొత్త ఆర్చిబిషపు డా॥ విలియం టెంపిల్‌గారు, ఆతనిభార్య కాంటర్బరీలో ఉండిరి. వారు క్షేమంగా ఉన్నారు.

అధికార ప్రకటన

కాంటర్బరీదాడి గురించి అధికార వ్యాఖ్యఇది:— సోమవారం వేకువ ఘంటలలో పండువెన్నెలలో జర్మను విమానములు ప్రఖ్యాతకెథీడలు పట్టణమైన కాంటర్బరీపైన ప్రతిక్రియ దాడి జరిపినవి. కెథీడ్రలునుకూడ శత్రువు నాశనము చేయదలచియుండుననుటకు ఏమీ సందేహములేదు. కాని దానికి నష్టం కలిగిందో లేదో భోగట్టా తెలిపి, శత్రువుకు సహాయం చేయదలచుటలేదు."

ఒక ప్రేలుడు బాంబు ఒక చర్చికి నూటిగా తగిలినది. ఇతర బాంబులధాటుకు కిటికీలు లోపలికి పడిపోయినవి. హతులైనవారిలో బౌట్ సుమస్తా, ఏ. ఆర్. పి. కంట్రోలరు ఉండెను. అతని యింటికి బాంబు సూటిగా తగిలెను. ఆబౌట్ సుమస్తా పేరు జి. డబ్ల్యు. మార్క్స్. ఇట్లు పడిపోగా దాని క్రింద అతడు, అతని భార్య చిక్కుకొనిరి. వారిని బయటకు తీయగలిగిరి. కాని మార్క్స్ గాయాలతో చనిపోయెను. అతనిభార్య ఆస్పత్రిలో నున్నది.

వెక్కుమంటలు

అనేక శతాబ్దాలుగా కాంటర్బరీ నుండవ నగరమని పేరువచ్చుటకు కారణభూతమైన కొన్నిభవనములు మంటలపాలయినవి. ఒక చర్చి తగలబడి శిథిలమైపోయి కాలిపోవుచున్నది. జర్మనుబాంబర్లు పైనతిరుగుచుండగానే దాని గోపురము భీకరధ్వనితో మంటలలోనికి కూలినది. అనేక వ్యాపార భవనములు బుగ్గి అయినవి. బాలబాలికల సెకండరీస్కూలు ఒకటి బుగ్గిఅయింది. దాడి క్రూరతను బట్టి చూస్తే జనసమ్మర్దము తేలికయని చెప్పవచ్చును. చాలామంది జ్యోతులు హెచ్చరికతో ఆశ్రయములకు వెళ్లిపోయియుండిరి. జర్మను బాంబర్లు ఉదయం 1-2 ఘంటలమధ్యన వచ్చినవి. ఒకవిమానం మండుచూ కూలినది. బ్రిటిషు రాత్రిఫైటర్లు శత్రువు నెదిరించినవి. చుట్టుపక్క జిల్లాలనుండిఅగ్నినిర్వాపకులువచ్చిరి. తెల్లవారునప్పటికి చాలామంటలు అదుపులోనికి వచ్చినవి. కాంటర్బరీ ప్రజలు మంచి ధయిర్యమును, నిబ్బరమును చూపిరి. ఇవాళ ఉదయం శిథిలములమీద ఎక్కుచునే వారు పనులకు పోవుచుండిరి. విచక్షణలేని బాంబింగువల్ల జనావాసభాగములు నష్టపడినవి. ఇండ్లులేనివారికి తాత్కాలిక సత్రములు ఏర్పాటు చేయబడినవి. పక్కఊరి సివిలు డిఫెన్సువారు ఏ. ఆర్. పి దళమునకు సహాయముచేయుచున్నారు. కాంటర్బరీ ఏ.ఆర్. పి. ఏర్పాట్లు పరీక్షలో నెగ్గినవి.

కొలోనుపట్టణం మధ్యభాగం నాశనమైనది

లండను, జూన్ 1:—

బ్రిటిషువాళ్లని వెయ్యి బాంబర్లు చిచ్చుబాంబులు వెయ్యటంవల్ల మంటలలోచిక్కి కొలోన్ పట్టణమధ్యభాగం నాశనమైందని జర్మనుపత్రిక ఒకటి ప్రకటించినటులస్టాక్‌హోంనుంచి న్యూయార్కుటైమ్సుకు వార్త వచ్చింది. కెథీడ్రల్‌కు నష్టముకలుగలేదని జర్మను అధికారులు చెప్పుతున్నారు. అమెరికన్ జనరల్ ఆర్మాల్డు ప్రతిరాత్రి ఇల్లాగే వాళ్ల భరతం పట్టిస్తామన్నాడు.

పత్రికలప్రశంసలు

స్వీడిష్‌పత్రిక లన్నీ కొలోన్‌లో విపరీతనష్టం కలిగిందని శీర్షికలుపెట్టినవి. ఈవిపరీత పరిస్థితులవల్ల దేశంలోని ఎ. ఆర్. పి. అంతా హిప్నురు తన అధికారముక్రిందకు తీసుకున్నానని ప్రకటించాడు. లండనులోని పత్రికలన్నీ ఇవాళ ప్రపంచ యుద్ధచరిత్రలో అపూర్వ విమానదాడిఅని ప్రచురించాయి. బొమ్మలేమి, పెద్దపెద్ద శీర్షికలేమి స్వాంగ్యచిత్రాలేమి, ప్రధానవ్యాసాలేమి, పత్రికలన్నీ ఇక్కడ బ్రహ్మాండంగా ఈ దాడిని గురించి వర్ణించాయి. కొలోనుపై ఆనాడు ఎగిరినవిమానములు 125 వరుసలుగ నక్షత్రమండలము నంటుచున్నట్లు ఆకాశభవనపంక్తులగ తీసినఛాయాచిత్రాలు ఒకపత్రిక ప్రకటించింది. ఇల్లాగే ఒకపట్టణం తరువాత ఇంకోపట్టణం తుదముట్టిద్దా మని చర్చిలు చెప్పిన మాటలు విశేషంగా ప్రకటించారు. సోమవారంగూడా పొగలు అల్లాడుతూనే ఉన్నాయని సంచారవిమానాలు కనుక్కొన్నాయి.

కొంపలుపోయిన ప్రజలవలస

కొంపలుపోయిన ప్రజలు ఇళ్లులేక అల్లాడుతూ అక్కడనుంచి వెళ్లిపోతున్నారు. వీళ్ళందర్నీ సురక్షితప్రదేశానికి జేరవెయ్యటానికి ప్రభుత్వం కృషిచేస్తోంది.

దాడివల్లనష్టం

న్యూయార్కు, జూను 2:—

కొలోనుపై దాడివల్ల 20 వేలమంది హతులైనట్లున్ను, 54 వేలమందికి గాయములు తగిలినట్లున్ను బెర్లినులో నిస్పాక్షికంగా లెక్కవేసినవారివల్ల తెలిసిన వార్తను న్యూయార్కు టైమ్సు ప్రకటించినది. జనమంతా పట్నం విడిచిపోతున్నట్లున్ను తెలియుచున్నది.

గాంధీకి సి. ఆర్. జవాబు

తన ప్రచారాన్ని సమర్థించుట

మదరాసు, జూన్ 1:—

తన ఉద్యమమునుగూర్చి గాంధి మహాత్ముడు మే 21 హరిజను పత్రికలో ప్రకటించిన వ్యాసమును గూర్చి సి. రాజగోపాలాచారిగారు యిట్లు చెప్పిరి: —

ముస్లిములీగు వారు నిజముగ పాకిస్తానును కోరినయడల వారు దానిని పొందకుండ ఎవ్వరును అభ్యంతరము కల్గింపజాలరు. అనే అంశం మాత్రం చెప్పినయడలచాలును. లీగువారు మధ్యవర్తుల పరిష్కారమునకు అంగీకరించి నచోతప్ప వోట్లయూలమువనో ఖడ్గముల మూలమువనో తప్పక పొందెదరని గాంధిమహాత్ముడు యీ కడపటివ్యాసంలో వ్రాసెను. పాకిస్తాను అంగీకరించవలెనని నేను కాంగ్రెసువారిని కోరుతున్నాను. నా పద్ధతికి గాంధిగారిపద్ధతికి నిజంగా ఏమీభేదం లేదు. ఉప్పుకి కర్పూరానికి ఉన్నంతభేదం కాదు. అరడజనుకి ఆరుకి ఉన్నతేడామాత్రంగలదు. అయినప్పటికి భేదాలున్నాయనుకోడంవల్లను నాప్రచారాన్ని ప్రతిఘటించడంవల్లను ప్రజలలో ఐకమత్యం కలగకుండా పోవడమున్ను జాతీయ దౌర్బల్యము యిటుపైనగూడ యుండడంవల్లను తటస్థిస్తూఉన్నది. జపానువారు సాయుధమయిన తమసేనతో మనదేశంమీదికి యుద్ధానికి రాగలరనే ఆపద మనదేశమునకు యింకా తొలగలేదు. అందువల్ల గత 20 సంవత్సరముల లోను మనము సాధించగల్గినదల్లా వ్యర్థంగా పోయేటట్లు కనబడుచున్నది.

"రాజగోపాలాచారిగారున్ను జాతీయ ముస్లిములున్ను గూడ పాకిస్తానువల్ల ఇండియాలోని ముస్లిములకు నిజంగా లాభంకలుగుతుందని నమ్మడంలేదు. అందువల్ల ఏదో ఒక రాష్ట్రమునకు స్వయంనిర్ణయాధికారమున్నదని అంగీకరించవలెననుట లేనిపోని పరిస్థితులను కలుగజేయుట వంటిదే" అని గాంధిగారు వ్రాసియుండిరి. వారు విషయమును సరిగ గ్రహించినట్లు గపడదు. ప్రజలలో వేరు వేరుపక్షాల వారికి అభిప్రాయాలలోను నిర్ణయములలోను భేదములు కలిగినపుడు నిర్బంధ పద్ధతినిగాని మానసికంగా దానితో సమానమైనటువంటి మరియొక పద్ధతినిగాని అవలంభించకుండా పర్యవసానమును తేల్చవలెనని మనము కోరిన యడల అప్పుడప్పుడు మనముఎదుటిపక్షంవారి కోరికలకు అంగీకరించవలసియే యుంటుంది. వారికోరికలు విశాలదృష్టిలో సరియైనవని కానవచ్చినప్పటికి వాటికొరకు ఆపక్షంవారు మొండిపట్టుపట్టిన యడల దానిని బడయుటకు వారికి హక్కున్నయడల, దానికి మనము అంగీకరిస్తేనే గాని దేశంలోశాంతి అభివృద్ధికలగవు. శాంతి అభివృద్ధి కలగడానికి మరొక మార్గములేదు. గనక నేను దేశములో అసత్యమైన పరిస్థితిని కలిగిస్తున్నాననుట భావ్యంకాదు. ఇండియాలో ముస్లిముల జనసంఖ్య ఏప్రాంతంలో మిక్కిలి హెచ్చుగా నుంటుందో తమకు స్వయం పోషకశక్తి ఏ రాష్ట్రంలోఉందని ముస్లిములు భావిస్తారో ఏరాష్ట్రంలో తమకు స్వయం నిర్ణయాధికారం కావాలని ముస్లిములు పట్టుబడతారో, ఆప్రాంతములో స్వయం నిర్ణయాధికారం కోరుటకు వారికి హక్కున్నది. ఆ ప్రాంతంలో వారికి సంపూర్ణస్వాతంత్ర్యంకలుగుతుంది అని ఇండియాలో ముస్లిములకందరికి ఘట్టి నమ్మకంకలిగేలాగు మనం చేయవలెనని నేను మనఃపూర్వకంగా నమ్ముచున్నాను. కేవలం ఊహపదాలగూర్చి పట్టుబట్టడంవల్లను అపాయం కలిగేటంత హెచ్చుగా విభేదాలను పెంపొందించుటవల్లను ఇండియాలోని ప్రజలలో సహకారంతోకూడిన దేశాభిమానం అత్యధికంగా కలగదు. నేను చెప్పిన పద్ధతిని అవలంభించడంవల్ల మాత్రమే అటువంటి దేశాభిమానం దేశమంతటిలో కలుగుతుంది." (యు. ప్రె.)

సర్ మీర్జా ఇస్మేలు

జయపూరు సంస్థాన ప్రధానమంత్రి

(మా ప్రత్యేకవిలేఖరి)

న్యూఢిల్లీ, జూన్ 2:—

మైసూరు దివానుగా పనిచేసి విరమించిన సర్ మీర్జా ఇస్మేలుగారిని జయపూరు సంస్థానం ప్రధానమంత్రిగా నియమించినట్లు తెలియుచున్నది.

పాత్రుడుగారి బాలసంజీవిని

లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.

డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,

నెం. 7, సారంగపాణి కోయిల్ యీస్టుస్ట్రీటు, కుంభకోణము. | తిరుచినాపల్లి బ్రాంచి: 18, అండార్ పిఠి, తెప్పకుళం.

అసమానమైన



రేడియం ఎమరీ తగినగ్రేడెడ్ గ్రెయినులలో 10, 12, 14, 16, 18, 20, 30, 40, 50, 60, 70, 80, 90, 120, 150 & 200 మెష్ తయారయి చేయబడును.

రేడియం ఎమరీ రైసుమిల్లులు, పిండి మరలు, ఎమరీపేపరు, ఎమరీగుడ్డ తయారు చేయుటకు, గ్రైండింగ్ వీల్సు, మెటల్ యిండస్ట్రీ, ఆర్టికల్ యిండస్ట్రీ, యెలెక్ట్రో ప్లేటింగ్, వాల్వ్‌గ్రైండింగు మొదలైనవాటికి నుపయోగించును.

సోల్ ఏజంట్లు:— ఆనంద బ్రదర్సు, గోరి బిడ్ నూర్ (మైసూరు సంస్థానం)

రేడియం ఎమరీ దినుసుచోటగూడ దొరకును.

సౌత్ ఇండియా కార్పొరేషను (మద్రాస్) లిమిటెడ్, ఎందూరి వీరయ్యవీధి, బెజవాడ.

అన్నివిధముల వేగులు కడుపుజబ్బులకు

HEWLETT'S
అజీర్ణముకు
MIXTURE

ఏ వయసులోనైన పుచ్చుకొనవచ్చును

హ్యూలెట్సు మిక్స్చరు

మంచి మందులషాపులలోను కెమిస్టులవద్దను దొరుకును.

మరియు 10 ఔన్సుల సీసాలలో అమ్మబడును.

12

ఆర్షరసాయనశాల
ముక్త్యాల (కృష్ణా)

మా ప్రసిద్ధౌషధములనుఒకసారివాడిచూడుడు:

1. అభ్రకభస్మము(అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సర్వప్రమేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)

ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరుకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరములద్వారాగాని సలహా పొందవచ్చును.

Consulting Physician:—
ఆయుర్వేదభూషణ సం. 6.
వేటూరి శంకరశాస్త్రి, ఎ.ఎం.ఎ.సి.

రోజాపుష్పలేహ్యం

మధురమయినది. మలబద్ధము, అతీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి మొ॥ వాటిని హరించి కాలవిశేషమును చక్కగా కలిగించును. 16 తు॥డబ్బి రు 0-10-0 వి.పి. చార్జి రు 0-7-0

పి. శి. ఏ. అందు కంపెని, No. 2. ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

ఆంధ్రదేశ వార్తలు

గురజాల

మే 28:—శ్రీ పరుచూరి రామలింగయ్య చౌదరిగారు నెల్లూరుజిల్లా ఉదయగిరినుండి వచ్చి పల్నాడుతాలూకా తహసిల్దారుగా చార్జీ పుచ్చుకొనిరి. (స్వ. వి.)

రేలంగి

రేలంగి, మే 29:—నిన్నటితో, రేలంగి బంతిఆటలు పూర్తియినవి. తణుకు జిల్లా ముదసలుకోర్టువారికి రేలంగి మిత్రమండలి వారికి పైవల్సు జరిగినవి, తణుకు జిల్లామున సబుకోర్టువారు, గెలుపొందిరి. (స్వ. వి.)

ఆముదాల పల్లి

నిజాంపట్నం, మే 31:—

స్థానిక పంచాయతీకోర్టులో ఖాళీఅయిన స్థానమునకు మెండు నరసింహంగారు పోటీ లేకుండా ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

మోపర్రు

తెనాలి, మే 31:—

తెనాలితాలూకా మోపర్రు గ్రామంలో నిన్నటిరోజున శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతను శ్రీ అసదు రామిరెడ్డి ఎం. ఎల్. ఏ. గారిచే బోర్డు బాలికా పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవము గావింపబడెను. (స్వ. వి.)

అమలాపురం

మే 29:—అమలాపురంపంచాయతీ బోర్డు స్పెషలు ఆఫీసరు టి. గోపాలకృష్ణరావుగారి ఉద్యోగ కాలపరిమితి ముగియుటచే టెంపరరి ప్రెసిడెంటు ఎ. విశ్వనాథం గారికి వీరు చార్జి ఇచ్చిరి. నిన్నటి దినము చార్జికారవేమను క్లబ్బువారు గోపాలకృష్ణరావుగారికి పిడ్కోలువిందులు జరిపిరి. (స్వ. వి.)

గుంటూరు

మే 29:—శ్రీయుత టి. ఎస్. పాలసు యం. ఏ. గుంటూరుజిల్లా యుద్ధప్రచార ఆర్గనైజరుగా నేర్పాటుకాబడిన సందర్భమున, నిన్నసాయంత్రము ఆంధ్ర క్రైస్తవకళాశాల భవనములో వారి గౌరవార్థమై సభ జరుగబడెను. డా॥ హెచ్. హెచ్. వైట్సు ఎం. ఏ., పి.హెచ్.డి. అధ్యక్షతవహించిరి (స్వ. వి.)

భీమవరం

మే 30:—భీమవరంలో అడిషనల్ డిస్ట్రిక్ట్ మునసబ్‌కోర్టును పెట్టుటకు హైకోర్టువారు శాంక్షనుచేసినారు. యీ కోర్టు జూన్ నెల 15 నుండి ప్రారంభింతురనియు, శ్రీ హెచ్. దేవదాస్‌గార్ని డిస్ట్రిక్ట్ మునసబుగా పోస్టుచేసినారనిన్ని తెలియవున్నది. (స్వ. వి.)

నిజాం పట్నం

మే 31:—స్థానిక ఆర్య వైశ్య పర్తక సంఘసభ్యుల సమావేశములో యీ దిగువవారు కార్యవర్గముగ ఎన్నుకోబడిరి.

అధ్యక్షుడు:—శ్రీ పేర్ల. వెంకటపున్నారావు, ఉపాధ్యక్షుడు:—కొల్లిపర. వెంకటరత్నం, కార్యదర్శి:— నాళం. కోదండ్రామయ్య. (స్వ. వి)

ఒంగోలు

మే 28:—నాట్యకళాప్రపూర్ణ శ్రీబల్లారి రాఘవాచార్యులుగారు "రామదాసు" నాటక ప్రదర్శన సందర్భమున యీవూరికి విచ్చేసినపుడు సి. వి. యస్. రీడింగ్ రూమ్ వారి ఆల్పాహారవిందొకటి సంగిరి. శ్రీ యస్. రాధాకృష్ణయ్యపంతులుగారి అధ్యక్షతను సభ జరిపిరి. శ్రీ ఆచార్యులువారు నేటి నాటకరంగములగూర్చి, శ్రీలే శ్రీవేషములు వేయుట కర్హులని, పురుషులు శ్రీవేషములుధరించుట సమంజసముకాదని ముచ్చటించిరి. (స్వ. వి)

తాడేపల్లిగూడెం

మే 29:—పాలకొల్లు పురపాలక సంఘం కమిషనర్ పి. సి. జేమ్సుగారిచట తహశీలుదారుగా నియమింపబడిరి. యిచటి తహశీలుదారు నిడుమోలు కనకసుందరంగారు యిచటి సబుమేజస్ట్రేటు ఎ. లక్ష్మణరావుగారి స్థానే నియమింపబడిరి.

కలిదిండి బంగార్రాజు, గిద్దా గోపాలరావుగార్లు కొవ్వూరు జెండులూరులో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లుగా నియమింపబడిరి. (స్వ. వి.)

నెల్లూరు

మే 28:—బొంబాయి టైమ్స్ ఆఫ్ ఇండియా ఫీఫ్ రిపోర్టరగు శ్రీ భైరవరపు హనుమంతరావుగారికి ఈదినంసాయంకాలం 6 గంటలకు జమీన్ రైతుపక్షికాకార్యాలయమున నెల్లూరు జర్నలిస్టు సంఘమువారి పక్షమున యస్. రామానాయుడుగారు విందొనర్చిరి. స్థానిక పత్రికాధిపతులును, మద్రాసు దినపత్రికల విలేఖరులు విందులో పాల్గొనిరి. విందు అనంతరము ఇష్టాగోష్ఠితో సమావేశము ముగిసెను. (స్వ. వి)

25-5-42సాయంత్రం నెల్లూరుపురమందిరమున బొంబాయి టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రధానవిలేఖరులను శ్రీ బి. హనుమంతరావుగారి యా జమాన్యమున నెల్లూరు మండల గోరక్షణసంఘ త్రైవార్షికోత్సవము జయప్రదముగ జరిగినది. (స్వ. వి.)

కడప జిల్లాబోర్డు

ఆంధ్రమహాసభ అధ్యక్షునకు సన్మానమొసగ నిర్ణయం

(స్వకీయవిలేఖరి)

కడప, మే 30:—

నిన్నటిదినము కూడిన కడప జిల్లాబోర్డు సమావేశములో శ్రీ బి. రంగారెడ్డిగారు ఆంధ్రమహాసభాధ్యక్షులగు సర్. విజయరాగారు కడపకు వచ్చినప్పుడు సన్మానపత్రమొసగవలె నని ఉపపాదించిన తీర్మానము ఏకగ్రీవముగ అంగీకరింపబడెను. జిల్లాబోర్డు అధ్యక్షురాలైన శ్రీమతి కే. రామసుబ్బమ్మగారు అధ్యక్షత వహించిరి.

ఎలిమెంటరీ విద్యాశాఖలో ప్రతిసంవత్సరమువచ్చు రు. 28152/-లు లోటును ప్రత్యేకముగా పన్ను విధించిగాని లేక సిబ్బందిని తగ్గించిగాని భర్తీచేయవలె నని ప్రభుత్వమువారు గావించిన సలహాను జిల్లాబోర్డువారు పరిశీలించి సిబ్బందినితగ్గించి నష్టమును భర్తీ చేయులాగు తీర్మానింపబడెను.

బెజవాడలో ఏ. ఆర్. పి. ఏర్పాటులు

బెజవాడ, మే 30:—

బెజవాడలో ఎ. ఆర్. పి. పనులు చురుగా జరుగుచున్నవి. ఇదివరకు బెజవాడ మునిసిపల్ కమిషనరుగావున్న సి. వరసింహంచౌదరిగారు, ఎ. ఆర్. పి. ఆఫీసరుగా నియమింపబడి బ్రైనింగు అయివచ్చిరి. మహబూబు అలీబేగ్ సాహెబు బి. ఎ. బి. యల్ గారు చీఫ్‌వార్డనుగాను, వి. కనకబాబయ్య చౌదరి, బి. ఎ. బి. యల్. గారు డిప్యూటి చీఫ్‌వార్డనుగా నియమింపబడిరి. ప్లాపుఆఫీసరుగా డిప్యూటి తహశీలుదారు సి. సూర్యప్రకాశరావు, బి. ఎ. గారు నియమింపబడిరి. బెజవాడ పట్టణములో పలుతావులందు అరువదివేల గాలనులనీరు నిలువజేయుటకు ఏర్పాటులు చేయుచున్నారు. పట్టణములో చాలా దోల్ల బెంచిలు కట్టుచున్నారు. (స్వ. వి.)

బెజవాడలో కృష్ణాజిల్లా మహిళాసంఘ వైజ్ఞానిక శిక్షణాశిబిరం

బెజవాడ, మే 27:—

కృష్ణాజిల్లా మహిళా సంఘం తరపున బెజవాడలోని భారత మహిళామండలిక్లబ్బులో వైజ్ఞానిక శిక్షణాశిబిరం ప్రారంభించబడింది. శిబిరానికి వివిధ ప్రాంతాలనుండి నలభై మంది విద్యార్థినులు వచ్చారు. మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ డిప్యూటి స్పీకరు శ్రీమతి ఆచంట లక్ష్మణమ్మగారు శిబిరాన్ని ప్రారంభించేశారు. శిబిరానికి శ్రీమతి సరోజిని, యం. ఏ గారు ప్రిన్సిపాలుగా ఉన్నారు. డాక్టరు అచ్చమాంబగారు, నెల్లి సోలింగరు, ఆచంట లక్ష్మణమ్మగార్లు శ్రీ కె. చలపతిరావు, బి. ఏ. బి. టి, యం. రాధాకృష్ణ యం. ఏ. చలపాని వాసుదేవరావుగారు మొదలైనవారు ఉపన్యాసకులుగా ఉంటారు. (బ. వి)

నంద్యాలలో కలరా తగ్గిపోవుట

నంద్యాల, మే 29:—

23 వ తేదీ నుండి మూడురోజులు యీ పురమున క్రొత్తగా కలరా కేసులు రిపోర్టు కాబడలేదు గాని యీ మునిసిపల్ ఆవరణ ముందే ఒక ప్రాంతమున పెక్కియందు నిన్న, మొన్నటిరోజులందు కలరావ్యాప్తి తీవ్రత నొందెను. నిన్న మొన్నటి రోజులందు అచట దాదాపు 24 గురికి కలరా వచ్చి అందు 7 మంది మరణించిరి. మొన్న ఒక్క రోజుననే 15 మందికి దగిలి అందు యిరువురు మరణించిరి. ఆ ఒక్క ప్రాంతమున దప్ప యీ పురమున యితరప్రాంతమునందు కలరా కేసులు లేవు.

ఈ పురమున కలరా ప్రారంభమైనప్పటి నుండియు నేటివరకు 132 రకు కలరాసోకి అందు 44 గురు మరణించిరి. యీ మునిసిపల్ ఆవరణమందలి దాదాపు 26,000 ల జనాభాలో దాదాపు 19,000 మందికి కలరా సూదిమందు యింతవరకు వేయబడినది. (స్వ. వి.)

క్రీ॥ శే॥ తలారి గోపాలరావు నాయుడుగారు

రాజమహేంద్రవరము, మే 27:—

26 వ తేదీ రాత్రి రావుసాహెబు తలారి గోపాలరావు నాయుడుగారు, 70 వ ఏట, వారి స్వగృహమున, చనిపోయిరని తెల్పుట కెంతయు విచారించు చున్నాము. వారు డిప్యూటి కలక్టరుగా పదివేసి ఫించను తీసికొనిరి. మా జిల్లా జస్టిసుపార్టి ప్రముఖులలో నొకరు. హరిజన ఉద్యమములో ఎక్కువగా పాల్గొనుచుండిరి. (స్వ. వి.)

బందరులో మంచినీటికి క్షామము

మునిసిపలుసంఘం కృష్ణకాలువనీరు కోరుట

బందరు, మే 31:—

బందరు మునిసిపల్ కౌన్సిలువారి స్పెషల్ మీటింగు నిన్నసాయంకాలము జనాబ్ యం. యం. తక్కీసాహెబు (చైరుమన్) గారి అధ్యక్షతను జరిగెను.

కుళాయి నెత్యులలోయున్న నీరు పట్టణములో సప్లయిచేయుటకు 4-6-42 వరకు వచ్చునని కమిషనరుగారు తెలిపిరి. కలక్టరుగారికి, డి. పి. డబ్లియు. వారికి యిందు విషయమై వ్రాసిన ఉత్తరప్రత్యుత్తరములను కౌన్సిలువారికి కమిషనరుగారు తెలియజేసిరి. కొలదిరోజులలోనే మంచినీటి కరవు బందరుకు సంప్రాప్తించనున్నది గాన వెంటనే కృష్ణలోని నీటిని బందరుకాల్వకు సప్లయి చేయించవలెనని సూపరింటెండింగు యింజనీరుగారిని కోరుటకు కౌన్సిలువారు తీర్మానించిరి. (స్వ. వి.)

రేవేంద్రపాడులో నవ్యభారతి వార్షికోత్సవము

రేవేంద్రపాడు, మే 29:—

మే 28 న సాయంత్రం తెనాలితాలూకా రేవేంద్రపాడునందున్న నవ్యభారతి ప్రథమ వార్షికోత్సవము శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి అధ్యక్షతను జరిగెను. ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమ రావుగారు సభను ప్రారంభించిరి.

సభా సందర్భమున విచ్చేసిన శ్రీ కె. వెంకటస్వామి నాయుడుగారిని అధ్యక్షులను, ప్రారంభకులను గోలొండ పత్రికాధిపతులు శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారిని నవ్యభారతికి ఉత్సవముతో గొంపోయిరి.

నవ్యభారతి నిర్వాహకుల తరపున శ్రీ పాతూరి నాగభూషణముగారు నవ్యభారతి ప్రథమ సంవత్సర కార్యనివేదికను సమర్పించిరి.

బాల బాలికలకు విద్యగరపుటకై జాతీయపద్ధతుల ననుసరించి ఇట్టి విద్యాసంస్థ నేర్పరచినందులకు తన్నిర్వాహకుల నభినందించుచు పలువురుపన్యసించిరి. (బ. వి.)

గుంటూరు జిల్లాబోర్డు వైస్ ఎలెక్షను

మే 31:—సత్తెనపల్లిఫిర్కా జిల్లాబోర్డు స్థానము వైస్‌యెలెక్షనుకు శ్రీయుత ఎలగూరి శరభయ్య కాంగ్రెసు తరపున అభ్యర్థిగాను శ్రీయుత చాపరాల కృష్ణబ్రహ్మము చౌదరి (ఇండిపెండెంటు అభ్యర్థిగా) పోటీ చేసిరి. కాని శ్రీయుత చాపరాల కృష్ణబ్రహ్మముగారు ఉపసంహరింపబడినిరి.

గుంటూరుపురపాలక సంఘము

గుంటూరు, మే 31:—

నిన్న సాయంకాలము గుంటూరు పురపాలకసంఘపు సాధారణసమావేశము రా॥ బ॥ తెల్లాసుల జాలయ్యశ్రేష్ఠిగారి అధ్యక్షత క్రింద జరుపబడెను.

పురపాలక సంఘపు పాఠశాలలకు, పురపాలకసంఘ సభ్యులకు, అధికారులకు, సిబ్బంది ఉపయోగార్థం 300 పుస్తకములు సమ్మాళ్వార్స్ యే. ఆర్. పి. ప్రచురణలు కొనుటకు యేకగ్రీవముగా ఆమోదింపబడెను.

గాంధిపార్కులో క్లబ్ (విశ్రాంతిగృహము) కట్టుటకుగాను క్రొత్త స్లాబులప్రకారం రూ 12,650 మంజూరు చేయబడెను. (స్వ. వి.)

బరంపురం మునిసిపాలిటీ

బరంపురం, మే 28:—

నిన్నటిదినము (28-5-42) బరంపురం మ్యునిసిపల్ కౌన్సిల్ సమావేశము శ్రీ పి. వి. నారాయణరావు (చైర్‌మేన్) గారి అధ్యక్షతను జరిగెను.

జనానా మిషన్ హాస్పిటల్ ఆకస్మాత్తుగా మూసివేయబడుటను స్త్రీలకు కలుగుతున్న యిబ్బందులను గుర్తిస్తూ ఆ ఆసుపత్రినే పునరుద్ధారణ గావించుటకుగాని, లేక మాతా శిశు సంరక్షణశాఖలోనే తగిన వైద్యసహాయము స్త్రీలు పొందగలిగేటట్లుగాని ఏర్పాట్లు తక్షణము చేయించాలనే శ్రీ యిమ్మిడిశెట్టి రామమూర్తిగారి సూచనకు కౌన్సిలువారు అంగీకరిస్తూ ప్రభుత్వ అనుమతిని కోరుటకు తీర్మానించిరి.

ప్రస్తుతమున్న కమిషనరు వారినే తిరిగి 3 సంవత్సరాలపాటు ఉద్యోగంలో వుంచవలె నని కౌన్సిలర్సు ఏకగ్రీవముగా తీర్మానము గావించిరి.

గంజాం సివిల్ సర్జన్‌గారు తిరిగి పురమందిరమును ఏ. ఆర్. పి. కార్యములకు వినియోగించుకొన ఇచ్ఛవలెనని కోరుచు వ్రాసిన లేఖను కౌన్సిలువారు తమ అసమ్మతిని తెలుపుతూ బరంపురం పట్టణానికి వున్న దల్లా యిదొక్కటే పబ్లికుహాలు అనియు, మధ్యస్థలమైనా సెలక్టు చేసుకుంటే బాగుండు ననియు తీర్మానించిరి. (స్వ. వి.)

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘం

అఖిలభారత కాంగ్రెసు సంఘం ఉద్యోగి తనిఖీ

జిల్లా సంఘములకు కార్యదర్శి సర్క్యులరు

బెజవాడ, మే 28:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యాలయం బెజవాడ గవర్నరుపేటకు మార్చబడిన దనియు ఉత్తరప్రత్యుత్తరములు గాత్రచిరునామాకు పంపవలయుననియు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం కార్యదర్శి జిల్లాకాంగ్రెసు సంఘములకు ఒకసర్క్యులరు పంపినారు.

అఖిలభారత కాంగ్రెసు సంఘమువారు ఇటీవలమించిన ప్రత్యేకోద్యోగిత్వరలో ఆంధ్రజిల్లాలలో తనిఖీచేయ వచ్చెదరనియు ఈ లోపుగ అన్ని జిల్లాసంఘములవారు నిర్మాణ కార్యక్రమము విషయమై సంజాయిషీలను పూర్తిచేసియుంచవలయుననియు ఈసర్క్యులరులో కోరబడినది.

సభ్యులనుచేర్పుట

జూన్ 30 వ తేది లోపున సభ్యులను చేర్చు కార్యక్రమము ముగియవలెను. నియమాలై 15 వ తేదీనాటికి సభ్యుల జాబితాలు రుసుము రాష్ట్ర సంఘమునకుచేరవలయనియు సామాన్య సభ్యులు 4 అణాలుఎన్నికల సంఘములలో సభ్యులుగ నుండదలచినవారు 8 అణాలు చందా చెల్లింపవలెననియు కార్యదర్శిగారు ప్రకటించు చున్నారు.

శైవ మహాజనసభ

ఒంగోలు తాలూకాలో సమావేశం

ఆకుల అల్లూరు, మే 31:—

శైవమహాసభ 25 వ వర్ధంతి ఉత్సవము ఒంగోలుతాలూకా అల్లూరు గ్రామంలో ఈ నెల 28, 29 వ తేదులయందు శ్రీ ముదిగొండ నాగలింగశాస్త్రులుగారి అధ్యక్షతను జరిగెను.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ కొంపలి రామనాథం పంతులుగారి అధ్యక్షతను ప్రతినిధులకు స్వాగత మొసగిరి. పీఠాధిపతుల మహాసభ అధ్యక్షులు ఉపన్యసించినపిమ్మట కొన్నితీర్మానములు గావింపబడెను.

తీర్మానములు

శైవమత గ్రంథములలో కొన్నిముఖ్యమైనవాటిని ముద్రించి చౌకధరలకు విక్రయించుటకు తీర్మానింపబడెను.

వైదిక మంత్ర తంత్రములందు పరీక్షలు పలిపి అందు ఉత్తీర్ణులైనవారిని ఉచితరీతిని సన్మానించుటకు తీర్మానింపబడెను. ఇందులకు పరీక్షకులు కూడ నియమింపబడిరి.

రాబోవు సంవత్సర సమావేశము

26 వ వర్ధంతి ఉత్సవమును ఒంగోలు తాలూకా ఈత ముక్కులకు శ్రీ కొంపల్లి బుచ్చయ్యగారు ఆహ్వానించిరి. ఈ ఆహ్వానము అంగీకరింపబడెను. (బ. వి.)

ఆంధ్రవాణిజ్యసంఘం

నూతన కార్యవర్గం

మద్రాసు, మే 31:—

నిన్నటిదినం వై. యం. సి. ఎ. భవనంలో జరిగిన ఆంధ్రవాణిజ్యసంఘం వార్షిక సభలో నూతన సంవత్సరమునకు ఈ క్రింది కార్యవర్గం ఎన్నుకోబడెను.

ఈ క్రింది నూత్నకార్యవర్గ మెన్నుకొనబడెను.

అధ్యక్షులు:—శ్రీ నారాయణదాస్ గిరధరదాస్, ఉపాధ్యక్షులు శ్రీ వావిళ్ళ వెంకటేశ్వర శాస్త్రి, కాశా సూర్యనారాయణ ఎస్. రామారావు, సెక్రటరీ: జి. శ్రీరాంబాబు, కమిటీసభ్యులు:—బి. పురుషోత్తం ఎస్. వెంకటరంగంచెట్టి, నాళంశ్రీ రామలింగేశ్వరరావు, ఎం. వి. శర్మ, సి. ఆదికేశవయ్య, గడ్డె రంగయ్యనాయుడు సి. రంగనాయకులు చెట్టి, టి. వి. ఎతిరాజులు చెట్టి ఎం. ఎతిరాజులునాయుడు, బి. రామచంద్రారెడ్డి, పి. జానకిరాంనుస్తా, కె ఎల్. నరసింహారావు, పి. రామస్వామిచెట్టి, వి. వి. పున్నయ్య, రామారావుగుప్తగారలు.

శ్రీ వావిళ్ల వెంకటేశ్వరశాస్త్రులుగారు కార్యదర్శిగచేసిన సేవ ప్రశంసించబడెను. అభినందనాలతో సభ ముగిసెను.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూన్ 2:—12-30 గం॥

పవరను 1 కి (టోకుధర)	37-0-0	
పవరను 1 కి (చిల్లరధర)	37 2 0	
మింటుబార్ గోల్డు తులా 1-కి (రడి)	48 2 0	
గోల్డుమోహరు తులము 1-కి	47 10 0	
వీసమెండి తులము 100-కి (రడి)	81 8 0	
వెండి ,, (బాయి)	77-12-0	
వెండి తులం 1-కి	0-13-3	

విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్వీసు)

లండను వెండి బంగారు

లండను, జూన్ 1:—

	కడపటిధర	చేటిధర
వెండి హోజరు	23-1/2	23-1/2
నాణెజా	23-1/2	23-1/2
బౌన్సుబార్ బంగారు జా.	8-8-0	8-8-0

లండను స్టాక్‌మారకము

లండను, జూన్ 1:—

	కడపటిధర	చేటిధర
రూపాయితనఖ్రసులు	8½% జా	62/- 62/-
కాన్సోల్స్	2½%	82-13/16 82-1/2
న్యూజిలాండు	3½	107-1/8 107-1/8
యుద్ధనఖ్రసులు	3½	104-7/8 104-15/16
లండింగులోన్	4%	114-13/16 114-15/16
ఎక్చిక్వెరు బాండ్లు	4%	114-1/4 114-3/8
వార్టర్సు బ్యాంకు ఐ. ఎ. & సి.		6-1/4 4-1/4
ఈస్టరను బ్యాంకు	జా	4-1/8 3-1/8
హాంగ్ కాంగ్ షాంగేబ్యాంకు		55½ 55½
చార్టరు బ్యాంకు ఆఫ్ ఇండియా		26½ 26½

లండను మారకము

లండను, జూన్ 1:—

	కడపటిధర	చేటిధర
అంతిమోద		
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
,,	4.03¾	4.03¾
,, మాడ్రిడ్	40.5	40.5
,, మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
,, బరక్	17.3/17.4	17.3/17.4
,, బొంబాయి(కొ)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూన్ 1:—

	శుక్రవారము క్లోజింగు	సోమవారము క్లోజింగు
జూలై	19.02/19.02	18.84/19.84
అగస్టు	19.30/19.30	19.10/19.11
సెప్టెంబరు	19.45/19.45	19.24/19.24
అక్టోబరు	19.50/19.50	19.29/19.29
నవంబరు	19.61/19.61	19.41/19.41
డిసెంబరు	19.71/19.71	19.51/19.51
మధ్యరకము హోజరు	20.55	Unreceived
July (Highest)		Unreceived
,, (Lowest)		,, ,,

న్యూయార్కు మారకం

న్యూయార్కు, జూన్ 1:—

వెనుకటి ముగింపు	చేటిముగింపు
టి. టి. న్యూయార్కు	
లండనుమోద	4.03¾ 4.03¾

బొంబాయి పంటలు

బొంబాయి, జూన్ 1:—

గోధుమల మార్కెటు మూయబడెను.

తిలిగింజలు	(సెప్టెం)	రూ 7.7.9
తీరుసెనగలు	(ఆగస్టు)	రూ 53.5.0

(అ. ప్రె)

మదరాసు ధరలు

వేరుసెనగ

చెన్నపురి, జూన్ 2 —

(581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు పోర్టాగిడ్డింగులు)

మెషిన్ పప్పు ఆఫీసురకం	84-4-0
వేరుసెనగనూనె(ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-కి) వల చెక్కురకం	74-0-0 74-8-0
ఎక్సుపెల్లర్	76-8-0 77-0-0
టెంకాయనూనె 88 పౌనలుగల డబ్బా 1-కి	10-12 9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	110-0-0 112-0-0

చక్కెర

ప్యాకి యస్. ఓ. ఆర్

నెల్లికుప్పం (విక్రేతలు)	83-0-0
కాన్పూరు	స్టాకులేదు
ఉయ్యూరు	,,
సామర్లకోట	,,

లోహపు మార్కెటు

మదరాసు, జూన్ 2:—

జింకమలామురేకులు:— డోరియా రేకులు 24 గేజి హాండ్రెడు వెయిటు కట్ట 32-0-0
26 ,, ,, బండలు 55-0-0

సాదారేకులు:— 26 గేజి హాండ్రెడ్ వెయిటు 24 గేజి రూ 45-0-0
,, 26 గేజి రూ 50-0-0

మెటల్ షీట్సు గుండ్రనివి యం.యస్. చదరమైనవి (హాండ్రెడ్ వెయిట్)

పలం. యస్. గుండ్రనివి	3/16	36-0-0	
1/4	34-0-0	5/16	32-8-0
3/8 టు 1	31-0-0	1/2" టు 1"	26-8-0

కడ్డీలు వివిధ సైజులవి హాండ్రెడ్వెయిటుకు 28-0-0 రూపాయలనుండి 36-0-0 రూపాయల వరకు.

స్వీడిష్‌కడ్డీలు ½" టు ¾" × 1"టు3" 60-0-0
ఆక్సిల్ కడ్డీలు 1¼" నుండి 2 35-0-0

(ఉక్కు రేకులు బారంవెల)

(ధరలు నూటికి ప్రకారం)

4" × 2" × 2 రేకులు బా. 1-కి	35-0-0
,, ,, ,,	45-0-0
యం. యస్. రేకులు (హాండ్రెడ్ వెయిటు) 3/16" టు ⅜"	50-0-0
యం. యస్. పీపాకట్లు 1/16" × 1" టు 2"	40-0-0
,, ⅛" × 1" టు 1¾"	35-0-0

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జూన్ 1:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముఖ్యపుపేళకు ధర లీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్	జూలై-ఆగస్టు	165 4 0
ఉమ్రా	(జూలై)	166 8-0
బెంగాల్	జూలై	148-8-0
బ్రోచ్ అత్యధికధర	జూలై-ఆగస్టు	186-0-0
,, అత్యల్పధర	జూలై-ఆగస్టు	180-8-0

దూదిధర నిలుకడతో ప్రారంభమై తరువాత కొంత పెరిగి ముగింపు వేళకు స్థిరంగా నుండెను.

కష్టపురోజులు ముందున్నవి!

వానకాలమునను

చీములు నెత్తము

కూడబెట్టుకొనును

కాని జ్ఞానముగల మానవుడు

అజాగ్రతగానే యుండి

భోగలాలసలో మునిగి తేలుచుండును

ఫలితము: వెనుకబడినవారికి కష్టము, అనాదరువు, దాస్యము.

మీ జీవితమును భీమా చేసుకొని

అన్నిగండములను తప్పించుకొనుడు

తగుజాగ్రత్త. ఇపుడేచేసికొనుము

లేనిచో ఎప్పుడు చేసికొనలేరు

ఆలస్యము అపాయకరము

వెస్టరన్ ఇండియా పాలసీ

యుద్ధప్రమాదములకు సైతము నిశ్చలమయిన రక్షణ యిచ్చును.

వెస్టరన్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్, నెల్లూరు.

హార్రులూ-వారి పూర్వోత్తరచరిత్ర

సింధులో వీరిమురంతములవల్ల ఏర్పడిన అరాజకస్థితి

[ప్రొఫెసరు ఘనశ్యామ జెఠానందు - సింధుశాసనసభ్యులు]

హార్రులెగవారి దురంతములవల్ల కలిగిన పరిస్థితులన, ఇతరులే కాకుండా సింధు రాష్ట్రీయులే చాలామంది గ్రహించలేకుండా ఉన్నారు. అసలు మంత్రులకు కూడా సరిగా తెలుసునేది సందేహమే. స్థానికంగా అక్కడుండి స్వయంగా చూస్తేనే గాని పరిస్థితులు ఎంత అపాయకరంగా ఉన్నాయో గ్రహించటానికి వీలు లేదు. పత్రికల్లో పడేదాన్నిబట్టి అంతా సరిగా తెలుసుకోటం కష్టం. ఎందవల్లనంటే పత్రికల్లో అంతా పడదు. పడ్డది కూడా కొద్ది.

పీర్ పిగారితో లనుచరము

హార్సుపీరుపగారో అనే ఆతని అనుచరులు అతనిని ప్రభుత్వం అరెస్టుచేసి మధ్య రాష్ట్రాలో జైళ్లలో ఉంచారు అతని అనుచరులు లక్షలు కూడా ఉన్నారట. వారిలో రెండు తెగలు, ఒకరు పలీలు తెగవారు. రెండవవారు ఫక్కీ తెగవారు. హార్సు అనేవారు ఈ రెండవ తెగకు చెందినవారు. వారిసంఖ్య వేలకొద్ది ఉన్నదట. వారు ముఖ్యంగా నాంఘర్, సింధ్, హూరా, మహరాపూర్ తాలూకాల్లో ఉంటారు. వారిలో చాలామందిని సెటిల్ మెంటులో ఉంచారు కొన్ని సంవత్సరాల క్రితము ఇది తీసేశారు. కాని పోలీసుకుమాత్రం వారు రిపోర్టు చేసికుంటూ ఉండాలి. ఇంతమటుకు ఎక్కడా ఎవరూ బహిరంగంగా అనకపోయినా వీరును అరెస్టుచేసింది రాజకీయ కారణ వలనే అని అంటారు. పోలీసువారి తప్పుడు రిపోర్టులమీద వీరును అరెస్టుచేశారని హార్సు అనుకుంటారు వీరు నేరస్థుడుకాడని వారి నమ్మకము. ప్రభుత్వంవారు అతని అరెస్టుకు కారణం తెలుపలేదు. కోర్టులో విచారణ సలుపలేదు తమ రెవర్నీ అతన్ని చూడనివ్వలేదనికూడా వారికికోపం పోలీసువారిని చాలా తిప్పలుపెడుతూ వుంటారట తాము రిపోర్టు చేసికోటంలో చాలా ఇబ్బందిపడక రావటమేకాకుండా అది నిత్యజీవితానికి అంతరాయం కలిగిస్తోందని వారు అనుకుంటున్నారు.

హార్సు దురాగతాలు

పీరు అరెస్టు తరువాత అతనిఇల్లు సోదా మొదలైన విషయాలకొరకు తెప్పించాయి దాంతో లూటీలు, దోపిడీలు, అస్తులు పాడుచేయటం కాలిపోను తీగలు తెగగొట్టటం మొదలైన దురాగతాలు సాగించారు. ఒకరోజుకూడా ఈ సమాచారం లేకుండా జరగేదికాదు. మొట్టమొదటవారు సంఘర్, సింజారో, మహదర్ లాల్ తాలూకాల్లో ఉండేవారు కాని "ఇప్పుడు భిభ్రా తాలూకా వరకు వచ్చారు వారిపనులన్నీ చేసేది వీరని విడుదలచేయించడమే వారి ఉద్దేశము. వారికి వీరు అంటే ఎంత అభిమానమో వర్ణించటానికి వీలులేదు. ఆయనంటే వారికి అమితభక్తి. చివరకి భార్యాపిల్లలంటే కూడా వారి కంత అపేక్షలేదు. వీరు భార్ చండీ అనే అతన్ని అరెస్టుచేస్తే అతని అనుచరులు ఇరా గల్లంతుచేయడం, ఆయనను వదలటం చూసి తాముకూడా అల్లర్లు చేస్తే తమ నాయకుని వదలుతారని వారనుకున్నారు. వీరుపగారోను అరెస్టుచేసి ఆరునెలలైంది మొదట్లో ఇన్ని అల్లరులు లేవు. ఇంత పెద్దవికూడాలేవు. కాని తరువాత తరువాత హెచ్చుమీరాయి. ఇదివరకున్న తాలూకాలోనే కాకుండా మిగతాతాలూకాలకుకూడా అల్లుకోటం మొదలు పెట్టాయి కాని వారుచేసిన ఏగురాగతాన్నిగురించి కూడా పూర్తివివరాలు చెప్పలేదు. వారు చేసినవన్నీ చెప్పాలంటే ఉద్వేగింపవుతుంది. అసలు పోలీసులకుకూడా పూర్తిసంగతులు రాకపోవచ్చును.

వాలిపద్ధతులు

ప్రభుత్వానికి ఎదురు తిరుగుదామని వారు ప్రతిజ్ఞచేస్తున్నట్లు పైన చెప్పాను. వారు వేరేప్రభుత్వం ఏర్పాటుచేసికున్నారు. వారు నాయకుణ్ణి రాజుగా ఏర్పాటుచేసికున్నారు. అధికారులను నియమించుకున్నారు. ఒక్కొక్క అధికారికి ఒక డిపార్టుమెంటు అప్పగించారు. మొట్టమొదట వీరుపగారోకు వ్యతిరిక్తులుగా ఉన్నవారిపైనే వారు కత్తిట్టారు. కాని తరువాత ఆ పద్ధతి మానేశారు. తమసర్వులు ఎక్కువగా గమనిస్తారనే ఉద్దేశంతో తుపాకులను, మందుగుండు సామాను మొదలైనవాటిని లూటీచేయడం మొదలెట్టారు. ఈ విధంగా చాలా తుపాకులు, డబ్బు సంపాదించగలిగారట స్త్రీలకు అపకారం చేయకూడదని మొదట వారు తమలోతాము సిద్ధాంతీకరించుకున్నా, వారిలో కొందరు వాళ్లయినవారు ఈ సిద్ధాంతాన్ని గౌంవించటంలేదు. వారు పైనికి పద్ధతులు నుసరించి నోపిడిలను మొదలైనవాటిని పాగిస్తున్నారు. దుస్తులుకూడా కాకి దుస్తులతో చేయించుకుంటున్నారు. ఏప్రిల్ 16వ తారీఖున క్విట్రోసంగ్రహ బస్సును అటకాయించినపుడు, వారి నాయకుడు కాకి దుస్తులను వేసికొనియుండుటయే కాకుండా హాటుకూడ పెట్టుకున్నాడట. సాంఘార్ చకగ్ వద్ద జమీందారు బొంబాయి సింధుపై పడ్డప్పుడు కూడా కాకి దుస్తులే వేసుకున్నారట. ముందు జమీందారువారు మిలిటరీ ఆఫీసర్లేమోనని మోసపోయినాడట. అర్డరులేనిదే తుపాకికాల్చిరట. కొందరిజమీందార్లమీద వర్తకులమీద పన్నులు కూడా విధిస్తున్నారట. లేకపోతే ఇది చేస్తాము అదిచేస్తామని బెదిరిస్తారట.

అనేకమంది వారిబెదరింపులకు లొంగుతారు. లేకపోతే వారిఆస్తి ప్రాణాలకు అపాయం.

అయితేసింధుగోజరిగే అత్యాచారాలన్నీ హార్సేచేస్తున్నారనుకోటంప్పు అనేకమంది కార్యర్థాలు చేస్తున్నారు, హార్సు మీదుగా పోతాయిగదా అని. వారిద్దరివల్లా సింధు రాష్ట్రం దురాగతాలతో నిండిపోయింది.

ప్రజలు గ్రామాలు వదిలేస్తున్నారు

సాంఘర్ తాలూకాలో ప్రజలు హిందువులు మహమ్మదీయులుకూడా గ్రామాలవదలి తాలూకాస్థలాలకు ఇళ్ళకుటమో, లేకపోతే పెద్ద పట్టణాలకు ఇళ్ళకుటమో చేస్తున్నారు. వారి రాత్రినిద్ర పట్టదు, సాంఘులలో ఊరిలో వచ్చే అయిదుమార్గాలను అడ్డంకట్టి చాగా పోలీసులు కట్టడాలపైన ఉండి చీకటి పడే దగ్గరనుంచీ తెల్లవారేవరకు కాపలాకాస్తూ ఉంటారు. దానివల్లకూడా జనానికి భయం తగ్గలేదు. ఆయుధాలతో గస్తీఉంటేగాని లాభంలేదు. ఉన్న గస్తీ వలంటీరు చేస్తున్నారు. వ్యవసాయదారులు ఇన్నారు నిర్భయంగా రాత్రిళ్లయిందాపొలాల్లో పండుకొనేవారు. ఇప్పుడు పొలాలలో పంటకుప్పలున్నా వాటిని వదిలివేసి ఇటికి పోతున్నారు. పొలాలలోని పంటకుప్పలు లూటీ చేయబడుచున్నవి. తగులబెట్టబడుచున్నవి ఇది గోదుమల పంటకాల మగుటచే ఈప్రాంతం గ్రామాలలో రైతులున్నారు. గాని లేనిచో ఈ దురాగతాలకు తట్టుకోలేక వారందరు గ్రామాలనవదలిపోయ్యేవారు. సాధ్యమైనంతత్వరలో పంటపనులు ముగించుకొని ధాన్యం తీసికొని వోకచోటుకు పోవలెనని వీరి సంకల్పం. పోలీసుబందోబస్తు లేనిదే రైతులు ఒక అడుగైనా ఇటు అటు పెట్టరు.

రైతుల వలస

హార్రుల భయమువల్ల సింజోంతాలూకాలో పంటలు పండించడం చాల తగ్గింది పెద్దమంది రైతులు, రైతుకూలీలు ఈ తాలూకాలు వదలి ఇతర స్థలములకు పోవుచున్నారు. ఈవిధమున పలుపోవువారినికూడా హార్రులు యెదిరించుచున్నారు. స్త్రీలుకూడ వీరి దురాగతములకు గురియగుచున్నారు వీరి పద్ద కాస్తకూస్త రూకలు అపహరింపబడుచున్నవి. వీగారో అనుచరులు కాని మహమ్మదీయులు కూడ గ్రామములు వదలి పోవుచున్నారు. ఈవిధమున వ్యవసాయ జీవితము తారుమారగుచున్నది. ఇట్లే కొంతకాలము జరిగిన యెడల ఏర్పడి గుర్భర ఆర్థిక దుస్థితివల్ల దొంగతనాలు బందిపోట్లు ఇంకను అధికము కావచ్చును.

సంగారు నగర దుస్థితి

సంగారు నగరం తాలూకా ముఖ్యపట్టణం. ఈ నగరంలో వుండడంకూడ క్షేమకరం కాదని తలచి నగరవాసులు నగరం వదలిపోతున్నారు. నగరంలో వుండేవారు పిడికిట్లో ప్రాణాలు పెట్టుకొని జీవితం నడుపుచున్నారు. అంగళ్లన్ని అస్తమయానికి మూయబడుచున్నవి. హోటళ్లు రాత్రి 9 గంటలకు మూయబడుచున్నవి. రాత్రి వేళలయందు ఇంటి మిద్దెలమీదనే జనులు నిద్రించుచున్నారు. ధనికులు చీకటిపడగానే మిద్దెలెక్కి బీగములువేసికొని తెల్లవారివమ్మటనే క్రిందికి దిగెదరు.

మవుల్వీలుకూడ పారిపోవుచున్నారు

హార్రులకు భయపడి మవుల్వీలుకూడా ఈ ప్రాంతములను వదలిపోవుచున్నారు. మవుల్వీలవలెగడ్డములు పెంచుకొన ఇతర మహమ్మదీయులు తమ గడ్డములు కత్తిరించుకొనుచున్నారు.

జమీందారుల స్థితి విషాదకరమైనది. వారి వద్దనున్న తుపాకులను తీసికొనుటకుహార్రులు ప్రయత్నించుచున్నందున పెక్కుమంది జమీందారులు తమ తుపాకులను ఇతరచోట్లకు పంపివేసియున్నారు. తుపాకియుంచుకొనుట కన్న తుపాకి లేకుండుటయే క్షేమకరమని వీరు తలచుచున్నారు

మైసూరు ఆదాయ వ్యయ అంచనాలు

అసెంబ్లీలో దివానుగారి ప్రసంగం

బెంగుళూరు, జూన్ 1:—

మైసూరు బడ్జెటు సమావేశమును ప్రారంభించుచు మైసూరు దివాన్ ఎమ్. మాధవరావు గారిట్లు చెప్పిరి:—

మైసూరు అసెంబ్లీ ప్రారంభమైన 61 వ్యవహారాలకు బెంగుళూరులో ఈ సభ జరుగుట ప్రప్రథమము. చాలమంది సభ్యుల అభిప్రాయములకు వ్యతిరేకముగనూడా అటులచేయుట తప్పనిసరియైనది. ప్రస్తావనసాలున ఆదాయం రు 507 లక్షలు ఖర్చులు రు 506 లక్షలు. 1942-23 ఆదాయం అంచనాలు రు 474 లక్షల 50 వేలు. ఖర్చు రు 478 లక్షలు. మిగుల్లు రు 1½ లక్ష. ఫారెస్టు డిపార్టుమెంటులో మనమనుకున్నదానికన్న ఆశలకుల ఆరుబేలు హెచ్చువచ్చినది. యుద్ధమువల్ల గంధపునూనె క్రయము తగ్గినది. బంగారంపై పన్నువల్ల ఆదాయం హెచ్చినది.

ఆదాయపుపన్ను హెచ్చింపు

పెట్రోలువల్ల, రైల్వేలవల్ల ఆదాయం తగ్గుచున్నట్లున్నది. మనఖర్చు చాలవిధముల హెచ్చుచున్నది. ఇందుకుగాను మన ఆదాయపుపన్ను రూపాయికి రెండణాలనుంచి 2½ అణాలకు హెచ్చింప సంకల్పించితిమి ఇందులకు ఓటు తీసుకున్నాము. యుద్ధమునకు మహారాజావారు రు 17 లక్షలు ఇచ్చిరి భారత నావికరక్షణకు రూ 6½ లక్షలు అందుండి వెచ్చింపబడెను.

స్వయం వివరాలు

సివిల్ డిఫెన్సుకు రూ 20 లక్షలు, విద్యకుగాను రూ 64 లక్షలు 25 వేలు వెచ్చింపబడెను. రైత్వారీ భూములు మినహా ఎక్సైజు ఫారెస్టు, రెవన్యూలపై రూపాయికి 3 పైసల విద్యాసుంకము వసూలుచేయబడును వయోజన విద్య ప్రోత్సహింపబడుచున్నది

వైద్య సౌకర్యాలు

ప్రభుత్వ వైద్యశాలలందు ఆయుర్వేద, యునాని వైద్యములకు తగు శ్రద్ధ ఇవ్వబడుచున్నది ఇందుకు రూ 1½ లక్షున్నర రూపాయలు ప్రత్యేకించబడెను. గ్రామ పారిశుద్ధ్యము పంచాయతుల పాలనకు, ఆదర్శ గ్రామ నిర్మాణములకు తగు కృషిచేయుచున్నాము.

పరిశ్రమలు

శ్రీ కృష్ణ రాజేంద్ర మిల్సు మైసూరు క్రోం కంపెనీ, టుబాకో కంపెనీ, స్పన్ సిల్కు మిల్సు, సుగర్ కంపెనీ లాభకరముగనే పనిచేయుచున్నవి. పెద్ద పరిశ్రమలు చిన్న పరిశ్రమలకు ప్రభుత్వము ప్రోత్సహించుచున్నారు.

కి॥ శే॥ సర్ ఇబ్రహీం రహింతుల్లాగారు

బొంబాయి, జూను 1:—

భారతఅసెంబ్లీకి చెనుక అధ్యక్షుడుగా వుండిన సర్ ఇబ్రహీం రహింతుల్లాగారు (జి. బి. ఇ, కె. సి. యస్. ఐ., సి. ఐ. ఇ) గారు బొంబాయిలో నేడుసాయంకాలము చనిపోయారు. ఇప్పుడు వీరివయసు 80యేళ్లు

శరణార్థులకు కేంద్ర సంస్థ

కొడైకెనాల్, జూన్ 1:—

మలయా బర్మా దేశాలనుంచి ఇండియాకు వచ్చిన శరణార్థులకు సహాయము జేయుటకై అఖిలభారత కేంద్ర సంస్థ యేర్పడుట అవసరమని తమకు కొందరు హ్రస్వన్నట్లును, అట్టి నిర్మాణమవసరమని తాము నమ్ముచున్నట్లును భారత ప్రభుత్వమువారిందుకు తోడ్పడగలరని ఆశించుచున్నామనియు, జూను 5 లోగా యీ సంఘమేర్పడవలెననియు యిందు విశ్వాసము గలవారు న్యూఢిల్లీలోనున్న విదేశ భారతీయ కేంద్రసంఘకార్యదర్శి పటేలుగారి పేర ఉత్తరప్రత్యుత్తరములు జరుపవలెననియు ఆ సంఘాధ్యక్షులు సత్యమూర్తిగారు ప్రకటించుచున్నారు.

సిడ్నీపై దాడియత్నం

శత్రుజలాంతర్గాములకు నష్టం

లండను, జూన్ 1:—

శత్రువు జలాంతర్గాములనుండి సిడ్నీపై దాడిసలుప యత్నించినట్లును, శత్రువుల మూడు మిడ్జెటు జలాంతర్గాములు ఆ ప్రయత్నంలో నాశనము చేయబడినట్లును ఆస్ట్రేలియాలోని మిత్రమండలి ప్రధాన కార్యాలయమునుంచి ప్రకటింపబడినది. ఒక మిడ్జెటు జలాంతర్గామి ఫిరంగిదెబ్బతో నాశనమయ్యెను. రెండుగాధముగా గుండుదెబ్బలు తిని నాశనమయ్యెను. శత్రువుదాడి యత్నము పూర్తిగా నిష్ప్రయోజకమయ్యెను. సైనిక కార్యములకు యేమాత్రమును అక్కరకు రాని ఒక చిన్నరేవు ఓడకు మాత్రమునష్టము లిగెను.

నష్ట వివరములు

లండను, జూన్ 2:—

సిడ్నీమీద జపాను జలాంతర్గామినుంచి జరిగినదాడివలన ఆర్గురు చనిపోయినట్లును, పదిమందికి గాయములు తగిలినట్లును పదమూడుమంది కనబడటం లేదనియు నైరృతి పసిఫిక్ మిత్రమండలి ప్రధాన కార్యాలయమునుండి ప్రకటింపబడినది.

విలియం హ్యూసు ప్రకటన

సిడ్నీ, జూన్ 1:—

పూర్వము ప్రధానమంత్రిగనుండిన విలియం హ్యూసు సిడ్నీ రేవుపై జపాను దాడి ప్రయత్నము భగ్నమైనందుకు సిడ్నీ ప్రజలందరును సంతసించెదరని ప్రకటించిరి. ఆస్ట్రేలియా రక్షణసేనలు జాగ్రత్తగా సమయము వేచియుండి తిరుగుదాడిచేయక పోయినట్లయితే మహానిపత్తు సంభవించి యుండెడిది.

శత్రు స్థావరములపై దాడులు

లండను, జూన్ 1:—

ఆస్ట్రేలియా మిత్రమండలి ప్రధాన కార్యాలయమునుండి చేసిన ప్రకటనలో టిమరుకేపొంగులలోని విమాన నౌకాశ్రయము పై రాత్రి మిత్రమండలి విమానదళము దాడి జరిపినట్లును, శత్రుస్థావరములపై బాంబులు వేసినట్లును కలదు. మరియొకసారి రాత్రి జరిపిన దాడిలో టిమారు ఫిలిపీనుప్రదేశముపై బాంబులను వేసిరి. న్యూగినీ, లేప్రాంతమున ఆదివారము తెల్లవారకముందు బాంబుల్లు దాడి జరిపెను. ఒక భవనమున మంటలు లేచెను.

మదరాసు రేడియో

(3-6-1942)

మదరాసు స్టేషను

మదరాసు 1. (211 మీటర్లు.) 1-వ ప్రసారం. ఉదయం: 7-0 గం. ‡7-20 గం. అరవము, తెలుగువార్తలు. 7-40 గం. ‡ 8-0 గం. ఆంగ్లమున వార్తలు. 8-10 గం.‡ 8 30 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం 1-0 గం. శ్రీ. కల్యాణి (వీణ) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. ‡ 2-0 గం. అరవము, తెలుగు వార్తలు. 2-10 గం. ఏ. ఐ. ఆర్. విద్వాంసులు. 2-30 గం. యస్. వి యస్. నారాయణన్ (గాత్రం) 3-0 గం. ముగింపు

3 వ ప్రసారం. సాయంకాలం: 4-0 గం. స్త్రీలకై ప్రసారం (ఇంగ్లీషు) 4-30 గం.‡ 5-0 గం. వి. చిన్నస్వామిసోదరులు (నాగస్వరం) 5-45 గం. యస్. వి. యస్. నారాయణన్ (గాత్రం) 6-0 గం. ఆంగ్లమున వార్తలు 6-10 గం. బరులుదాడి 6-15 గం. వాణిజ్యవార్తలు. 6-20 గం. ‡ 6-25 గం. తెలుగు, అరవము వార్తలు. 6-45 గం. యస్. వి. యస్. నారాయణన్ (గాత్రం) 7-0 గం. పారరక్షణగూర్చి తమిళప్రసంగం. 7-15 గం. పి. చూడామణి (గాత్రం) 7-45 గం. వి. చిన్నస్వామి సోదరులు (నాగస్వరం) 8-0 గం. పి. చూడామణి (గాత్రం) 8-30 గం. అమెరికను విమర్శ 8-45 గం. తమిళనాటకం. 9-0 గం. మన యుద్ధసహాయ్య యత్నంగూర్చి. ప్రసంగం. 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు 9-20 గం. ఆంగ్లమున వార్తలు. బి. బి. సి వార్తలు, యుద్ధవార్తల విమర్శ 10-0 గం. ముగింపు.

(41-27 మీటర్లు) సాయం. మదరాసు 1 లో వలె. 5-45 గం. మళయాళము, కన్నడభాషలందు వార్తలు. 6-0 గం. మదరాసు 1 లో వలె. 6-35 గం. గ్రామీయులకై ప్రసారం. 7-0 గం. మదరాసు 1 లో వలె. 7-15 గం. విరామం.

60.98 మీటర్లు.) 7-45 గం. నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లో వలె 9 30 గం. జి. కల్యాణి(వీణ) 10-0 ముగింపు.

‡ గ్రామఫోను రికార్డులు.

పరిపంటకు ప్రోత్సాహం

మదరాసుప్రభుత్వ ప్రకటన

మదరాసు, జూను 2:—

వచ్చే మూడు ఫస్లీలయందును గవర్నమెంటు బజారులందు కొన్నిరకము వాలో శిస్తుకట్ట నవసరంలేకుండా తినుబండి ధాన్యం రకిసహోపండించుకోవచ్చునని ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి. గత రెండేండ్లలో యిట్టి పంటలు పండించిన బజారులందే యీ సౌకర్యముండును.

కాని ప్రస్తుత నిబంధనల ప్రకారం మందుగా సాగునీటి నుపయోగించుకొనేందుకు అనుమతి పొందవలసియున్నవో ఆ అనుమతి పొందియే తీరవలెనని నిర్ణయించిరి.

ఈ సౌకర్యం తంజావూరు, తిరుచునాపల్లి జిల్లాలలో కావేరీక్రింద సాగుభూములకు వర్తించును.

జూలయి 1 బాంకు సెలవు

జూలయి 1 వ తేదీ బ్యాంకుల సెలవుదినము. యుద్ధ పరిస్థితుల ననుసరించి యీ సెలవు రద్దుచేయబడినది. కాని బ్యాంకులవారు వర్తకులు తిరిగి కోరినందున సెలవు వుండునట్లే యిపుడు ప్రభుత్వమువారు ప్రకటించిరి.

డీసిలు ఆయిలు కంట్రోలు

మదరాసు, మే 31:—

మద. ఇ. ఆయిలు అడ్వైజరీ కమిటీవారు యిటీవల సభచేసి, డీసెలు ఆయిలు కూడ కంట్రోలు స్కీముక్రింద చేర్చుటకు నిశ్చయించి ఇండియా ప్రభుత్వంవారికి సూచించిరి.

(ఆ. ప్రె.)

రైలు ఇంజను రెండెడ్లబండి డీకొనుట

మద్రాసు, జూను 2:—

మందసా - పలాసా స్టేషన్లమధ్య రైలు ఇంజను రెండెడ్లబండితో డీకొనగా, బండి తుక్కయిపోయి, ఎడ్లు చచ్చిపోయినవి. బండివాడు బాగా దెబ్బలు తిన్నాడు. ఇంకొకమనిషి లైనుపై పడివుండగా తొలగించి బండివాణ్ణి డ్రైవరు ఆసుపత్రిలో చేర్చాడు.

మద్రాసు, జూను 2:—

సర్ ఎస్. వరదాచారి నిన్న రాత్రి మద్రాసు వచ్చారు.

బొంబాయి బస్సుసమ్మె

ముగింప కార్మికుల నిర్ణయం

బొంబాయి, జూన్ 1:—

బొంబాయి బస్సు, ట్రాము పనివారు సమ్మెకు మానివేయుటకు యీవారాళ సాయంత్రము సభలో నిశ్చయించి రేపు ఉదయం పనిలోచేరుటకు తీర్మానించిరి.

లిబియా యుద్ధము

(1 వ పేజి తరువాయి)

జనరలు లడ్విగు క్రూవెల్లుగారు ఒకగస్తీ విమానములో పోవుచుండగా బ్రిటిషువేనలున్నచోట ఆ విమానం క్రిందికి పడగొట్టబడెను. అప్పుడు క్రూవెల్లుగారు ఖైదీగా పట్టుకోబడిరి.

మే 31 తేదీ యుద్ధం

సైరెనీషియాలో మేనెల 31 తేదిని అనగా ఆదివారమునాడు జర్మను సాయుధ మోటారు సైన్యములపై బ్రిటిష్ మెట్టపటాలములను బ్రిటిషు విమానాలున్నూ తెబ్బకొట్టుచునే యున్నవి. జర్మనుల విమానబలమున్నూ మెట్టపటాలముల బలమున్నూ యెక్కువగానే ప్రయోగింపబడుచున్నది.

జర్మను విమాననష్టము

శత్రువిమానాలతో బ్రిటిషు విమానాలు అనేకపర్యాయములు పోరాడెను. యీ విమానపోరాటములలో 4 జర్మను విమానములు పడగొట్టబడెను. మరికొన్ని చెడగొట్టబడెను.

మార్టూబావద్దను క్రీటిమీ ప్రాంతంలోను జర్మను సేనలు లిబియాలోనికి దిగుచుండును. ఈ ప్రాంతాలమీదకు మే 31 తేదీని జూను 1 తేదిని బ్రిటిషువిమానములు వెళ్లి బాంబులు వేసెను. డెర్నా ప్రాంతమువీదను యెక్కువగా బాంబులు వేయబడెను. పెద్ద మంటలు పైకిలేచెను.

మాల్టాపై శత్రువిమానదాడి తగ్గెను

మే 30 వ తేది మధ్యాహ్నం మొదలు మే 31 తేదీ మధ్యాహ్నంవరకు మాల్టాపై శత్రువిమానదాడి తగ్గెను. ఒక ఇటాలియను విమానం శనివారం సాయంకాలం అచట పడగొట్టబడెను. శనివారంరాత్రి ఒక విమానం పడగొట్టబడెను.

సిసిలీలోని మెస్సినామీద ఆరాత్రియె బ్రిటిషువిమానాలు దాడివెడలెను.

19 బ్రిటిషు విమానాలు కన్పించుటలేదు కాని ముగ్గురు బ్రిటిషువైమానికులు క్షేమంగానే ఉన్నారు.

జూను 1 వతేదీమాల్టాపై విమానదాడి

జూను 1 వ తేదిని మాల్టాపై కొలది జర్మను విమానములు కొలదిబాంబులను వేసెను. పౌరులకు నష్టము కలుగలేదు. సొత్తునష్టము కలుగలేదు.

గొరిల్లాయుద్ధానికిశిక్షణ

లాహోరులో శిబిరస్థాపన

లాహోరు, జూను 1:—

పంజాబువిద్యార్థిసంఘంవారు లాహోరులో మొదటిసారి గోరిల్లాయుద్ధము ట్రేయినింగు శిబిరము నేర్పరిచారు. నేడు సాయంకాలము ఫార్మీ క్రిస్టియను కాలేజీ ఆవరణలో రాజామణి పటేలుగారు దీని తెరచారు. దీనిలో పంజాబు, బెంగాలు, బీహారు, సింధు సింహళము విద్యార్థులకు 300 మందికి పదిరోజులపాటు ట్రేయినింగు ఇయ్యబడును. వీరికి ట్రేయినింగు యిచ్చుటకు సైనికశాఖవారు సైనికాధికారులను పంపించారు. క్రిస్టియను కాలేజీ ప్రిన్సిపాలు డా॥ ఎస్. కె దత్తగారు విద్యార్థులపక్ష స్వాగత మిచ్చారు. ప్రజలలో ఐకమత్యము కలుగవలెనని పటేలుగారన్నారు. ప్రథమచికిత్స తుపాకులను కొట్టుట, రణరంగములలో నడుచుకొనే పద్ధతి మొదలైన వాటిని వీరికి నేర్పుతారు.

నోటీసు

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, పి. వి. సుబ్బారావుగారు 1-5-1942 వరకు ఏలూరులో రేడియో వగయిరా ఎలక్ట్రిక్ సుద్దులలో డీలుచేస్తూవున్న ప్రతిభ జనరల్ ట్రేడింగుకంపెనీ తరపున మానేజరుగా పనిచేస్తూ చెప్పకుండా మానివేశినారు. సదరు పి. వి. సుబ్బారావుగారికి మా కంపెనీయందు యెట్టి సంబంధము లేనందున్ను మా కంపెనీ తరపున వారు డీలు చేయుటకు వీలులేదు. ఎవరైన వారితో డీలు చేసేయడల కంపెనీకి గాని కంపెనీ పూచ్రయిటరుగారికి గాని ఎట్టి బాధ్యతలేదని యిందుమూలముగా తెలియపర్చుట మయినది.

ప్రతిభ జనరల్ ట్రేడింగ్ కో,
ఏలూరు.

శ్రీదుర్గాకళామందిరము

బెజవాడ.

2-6-42 మంగళవారం

మొదలు

నేషనలు స్టూడియోవారి టాకీఫిల్ము

పూజా

PUJA

సర్దారు అక్తారు, సితారో, జ్యోతి వగైరా.

మెడిటరేనియనులో శత్రునావలవంపు

లండను, జూన్ 1:—

మెడిటరేనియనులో మన జలాంతర్గాములు శత్రువుల సప్లయిఓడలను 12 వేలటన్నుల వానిని ముంచివేసినట్లు అడ్మిరాలిటీ ప్రకటన చేయబడెను. వీరికిదోడు ఒక మధ్యరకం సప్లయి ఓడపై టార్పెడోలేయగా అదికూడ మునుగుచు ఒడ్డుచేరెను. ఒక పెద్ద సప్లయి ఓడను టార్పెడోచేయగా బాగానష్టపడెను

వాషింగ్టను, జూన్ 1:—

కరిబియను సముద్రంలో మధ్యరకం బ్రిటీషు వర్తకశాఖను టార్పెడో చేసినట్లు నౌకాశాఖవారు ప్రకటించిరి. అందు బ్రతికిన వారు తూర్పుతీరపు రేవు చేరిరి.

వారమున కొకసారి శిరోజములను శుభ్రపరచుటకు నిబంధనములు

అమ్మలారా, మీరుగ్రహింపవలసిన అమూల్యమగు విషయము ఇదిగో!



1 ఒకసీసా టాంకో కొబ్బెరనూనె షాంపూను కొనుడు(స్వల్పవెల నేడేకొనుడు.)

2 వెంట్రుకలను మర్దన చేయుడు.

3 సుమారు సమృద్ధిగా లభించువరకు షాంపూను నీరాళముగా పట్టించుడు. శుభ్రమైన నీటితో కడుగుడు. వెంట్రుకలను ఆరనిండు.



4 బ్రష్‌తో బాగుగా తుడిచి, వెంట్రుకలను దువ్వినమీదట దాని ఫలితమును చూచి ఆనందించుడు.

టాంకో కొబ్బెరనూనె షాంపూ మీ వెంట్రుకలను మృదుపరచును గట్టిపరచును, మెరుగు నిచ్చును. ఎల్లప్పుడు వాడుడు. అన్ని కొప్ప అంగళ్లలో దొరకును.

టాంకో
కొబ్బెరనూనె షాంపూ
టాంకో సేల్స్ డిపార్టుమెంటు,
A TATA PRODUCT
మదరాసు అండు సికింద్రాబాదు.

ది తాతా ఆయిల్‌మిల్స్ కం॥ లి॥ తాతాపురం. బొంబాయివారిచే తయారుచేయబడినది.

సంపూర్ణాధీనతకు

"డాక్టరు మహాంబ్స్ నైట్ పిల్సు" వాడండి

"డాక్టరు మహాంబ్స్ నైట్ పిల్సు" పుంస్త్వమును వృద్ధిపరచి మూత్రవ్యాధుల తొలగించుటలో అద్భుతశక్తిగలవి. ఈ వనమూలికారసాయనపు మహత్తర ప్రభావమునుగురించి విశేషంగా చెప్పడం అనవసరము. ఏదో ఒక అంగమునకే శక్తినిచ్చునది కాదు. శరీరమున కంతా శక్తినిచేకూర్చి స్థిరమైన ఫలితమును ప్రసాదించును. నిండు యౌవ్వనమును పొందడానికి ఒక పెట్టెలోగల శక్తివంతమైన పది మాత్రాదులే చాలును. ఏ వయస్సువారికైనా ప్రత్యేకసమయాల్లో ఒక్క మాత్రాదే ఆశ్చర్యకరంగా పనిచేస్తుంది. నేటినుండే "డా॥ మహాంబ్స్ నైట్ పిల్సు"ను వాడండి— వాడి మీ తరుణ వయస్సులోవలె తటుచుగాను, అధికబలంతోనూ మీ సంసారిక సౌఖ్యాన్ని అనుభవింపగలరో, లేదో, చూడండి. వెల పెట్టె రు. 5/- పోస్టేజి అణాలు 9. ఎక్కడనైనా దొరకును. ఏజంట్లు:

అప్పా అండ్ కంపెనీ, అప్పా బిల్డింగ్స్, చైనాబజారు, మద్రాసు.

Printed & Published by S. Sambhu Prasad at the AndhraPatrika Press, 7 Thambu Chetty Street Madras